జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | బుధవారం 10 జూన్ 2026 | సంపుటి : 01 | సంచిక : 168 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమాంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## భారత రాజకీయాల్లో అజేయ శకం..

- నెహ్రూ రికార్డు బద్దలు.. ప్రధాని మోదీ భావోద్వేగ పోస్ట్!
- భారత రాజకీయ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం లిఖించబడింది
- సరిగ్గా 12 ఏళ్ల క్రితం 2014 మే 26న దేశ ప్రధానిగా సరికొత్త ప్రస్థానాన్ని ప్రారంభించిన నరేంద్ర మోదీ, నేడు అత్యంత అరుదైన చారిత్రక మైలురాయిని అధిగమించారు

# ఆర్థిక వ్యవహారాల పర్యవేక్షణకు ఏఐ టాస్క్‌ఫోర్స్



- వివిధ శాఖలకు కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్లను నిర్దేశించిన సీఎం
- పనితీరు అంచనా వేసేలా స్కోరింగ్ విధానం అమలు చేయాలని నిర్ణయం
- ఆర్థిక స్థితిగతులు నిర్దేశించేందుకు ప్రతి నెల 12న నివేదికలు

**అమరావతి**

ఆర్థిక వ్యవహారాల పర్యవేక్షణకు ఏఐ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా డేటా డ్రివెన్ గవర్నెన్సుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి లక్ష్యాలు, కీ-పెర్ఫార్మెన్సు ఇండికేటర్లపై సీఎం సమీక్షించారు. క్యాంపు కార్యాలయంలో సమీక్షకు ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ, ఉద్యాన, రవాణా, పర్యాటకశాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి వివిధ ప్రభుత్వ శాఖలకు కీ పెర్ఫార్మెన్సు ఇండికేటర్లను సీఎం నిర్దేశించారు. - మిగతా 3లో



# రేషన్ దుకాణాల్లో ఇక 'స్టీమ్ రైస్'

- 1,000 మినీ మార్ట్‌ల ఏర్పాటుకు శ్రీకారం
- మధ్యాహ్న భోజన పథకం కింద పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు
- చీజజఖీ సహకారంతో 1,000 మినీ-మార్ట్‌ల ఏర్పాటు
- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటన

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖలో విప్లవాత్మక మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. త్వరలోనే రేషన్ దుకాణాల ద్వారా నాణ్యమైన 'స్టీమ్ రైస్' (ఆవిరిపై ఉడికించిన బియ్యం) పంపిణీ చేయనున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. సోమవారం సచివాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు దీటుగా సామాన్యులకు - మిగతా 3లో



## టెర్రర్ నెట్‌వర్క్‌పై ఎన్ఐఏ నజర్

- హరియాణా, పంజాబ్‌లోని 18 చోట్ల సోదాలు
- నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) దూకుడు
- పాక్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాది షహజాద్ భట్టికి సంబంధించిన మూడు కేసుల్లో పంజాబ్, హరియాణాలో దాడులు
- పలు ఆధారాలు స్వాధీనం

## అయోధ్య రామమందిరానికి రూ.500 కోట్లకు పైగా విరాళాలు

- రోజుకు సగటున రూ.8 లక్షల ఆదాయం
- ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగినప్పటి నుంచి సుమారు 15 కోట్లకు పైగా ప్రజల ఆలయ సందర్శన
- ఒక్కో భక్తుడి నుంచి సగటున రూ.33 కంటే ఎక్కువ విరాళం



# సరికొత్త రాజకీయ సమీకణాలు

- పార్లమెంటులో 2/3 మెజార్టీ సాధించే దిశగా ఎన్డీఏ
- కీలక బిల్లుల ఆమోదానికి మోదీ సర్కార్ ప్లాన్?!
- టీఎంసీ ఎంపీల తిరుగుబాటుతో పాటు డీఎంకే ఎంపీల మద్దతు కోరే అవకాశం
- మోదీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వచ్చే వర్షాకాల సమావేశాల్లోనే మళ్లీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం




**హైదరాబాద్**

తమిళనాడు, పశ్చిమ బంగాల్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత దేశ రాజకీయాల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నారు. ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ ఎంపీల తిరుగుబాటు సరికొత్త సమీకరణాలకు తెరలేపింది. ఈ పరిణామాలు కేంద్రంలోని చీణూ ప్రభుత్వానికి భారీ ఊరటనిచ్చేలా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే మోదీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వచ్చే వర్షాకాల సమావేశాల్లోనే మళ్లీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇంకా 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' వంటి కీలక బిల్లులను ఆమోదించుకునేందుకు చర్యలు - మిగతా 2లో

## దేశ భద్రతకు వ్యూహాత్మక సొరంగం

- జోజిలా టన్నెల్ చివరి బ్లాస్ట్ విజయవంతం
- ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో నిర్మిస్తున్న జోజిలా టన్నెల్‌లో తుది బ్రేక్‌థ్రూ పూర్తి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సమక్షంలో చివరి బ్లాస్టింగ్ నిర్వహణ
- ఇప్పటికే 85 శాతం పనులు





విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదం

## బాధిత కుటుంబాలకు మంత్రి లోకేశ్ పరామర్శ

- స్టీల్‌ప్లాంట్ ప్రమాద మృతుల కుటుంబసభ్యులకు మంత్రి లోకేశ్ పరామర్శ
- కేజీహెచ్‌లో బాధిత కుటుంబాలకు కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, లోకేశ్, ఎంపీ శ్రీభరత్, అనిత
- ప్రమాదం జరిగిన తీరును కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్న లోకేశ్

# మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున పరిహారం

- విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్రమాదస్థలిని పరిశీలించిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- కార్మికుల నుంచి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్న పవన్
- క్షతగాత్రులకు రూ.10 లక్షల చొప్పున పరిహారం



**అమరావతి**

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అత్యవసర చికిత్స పొందుతున్న బాధితులను విశాఖ కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరామర్శించారు. ముగ్గురు బాధితులను, వారి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఘటన జరిగినప్పుడు షిఫ్ట్‌లో ఎంతమంది ఉన్నారని ఆరా తీశారు. ప్రమాదానికి గల కారణాలను, ఆ సమయంలో అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిపై కిమ్స్ ఆసుపత్రి మేనేజ్‌మెంట్, నిపుణులైన వైద్య బృందంతో పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా సమీక్షించారు. బాధితులకు ఎలాంటి లోటు లేకుండా అత్యుత్తమ, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని బాధితులకు పవన్‌కల్యాణ్ భరోసా ఇచ్చారు. విశాఖ స్టీల్ - మిగతా 3లో

# పెట్రోలు డీజల్ గ్యాస్ నిత్యావసర ధరలను తగ్గించాలి

– వామపక్షాల డిమాండ్

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 9 (ప్రజాజ్యోతి)** పెట్రోలు డీజిల్ గ్యాస్,నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని బద్వేల్ పట్టణంలో వామపక్షా పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నందు మానవహారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వీరశేఖర్. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ,పి, చాంద్ భాష సిపిఐ (ఎం.ఎల్. లిబరేషన్) జిల్లాస్టీరింగ్ కమిటీ సభ్యులు ఎస్.చంద్రశేఖర్ లు మాట్లాడుతూ పెట్రోలు, డీజిల్, గ్యాస్, కేంద్ర రాష్ట్రాల తగ్గించాలని. కే.జీ.బేసిన్లో దొరుకుతున్న గ్యాస్ లో సగం వాటా మన రాష్ట్రానికి ఇవ్వాలని., పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని., కార్పొరేట్లకు రాయితీలు రద్దుచేసి ప్రజలపై భారాలు తగ్గించాలన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల్లో సగానికి పైగా కేంద్ర, రాష్ట్రల పన్నులే ఉన్నాయని ఎద్దేవ చేశారు. 12 సంవత్సరాల బిజెపి నరేంద్ర మోడీ ఎన్ డి ఏ గవర్నమెంట్ లో పెట్రోల్ డీజిల్ ధరలు రెట్టింపు అయ్యాయని గుర్తు చేశారు. ధరలను తక్షణమే తగ్గించాలని, నేటి దేశంలో, రాష్ట్రాలలో బిజెపి, ఎన్డీఏ ప్రభుత్వాలు రాజ్యాంగం ప్రకారం పనిచేయడం లేదని విమర్శించారు. రాజ్యాంగేతర శక్తులు పాలక ప్రభుత్వాలుగా వస్తున్నాయని హెచ్చరించారు. యునేస్కో నివేదిక ప్రకారం భారతదేశంలో 25% మంది ప్రజలు ఆకలి సమస్యను ఎదుర్కొంటున్నారని, సమతూల్య ఆహారం అందడం లేదని వెల్లడించిందన్నారు. భారత ప్రభుత్వ వద్ద కంటే కార్పొరేట్ల, పెట్టుబడిదారుల వద్దే ఎక్కువ సంపద పోగుపడుతోందని ప్రభుత్వ నివేదికలే వెల్లడిస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరికి పని, ఉపాధి, గౌరవ వేతనం అందించాల్సిన ప్రభుత్వం బాధ్యత నుండి తప్పుకుంటుందని అన్నారు. ప్రజలు మౌనం వీడి గొంతు విప్పాలని పిలుపునిచ్చారు. ప్రజల చైతన్యం మీదనే రాజ్యాంగం భవిష్యత్తు, ప్రజాస్వామ్యం మనుగడ ఆధారపడి ఉందన్నారు. నేటి ఎన్నికల ఫలితాలును కులం, మతం, డబ్బు, అధికారం ప్రభావితం చేస్తున్నాయని ప్రజాభిప్రాయానికి విలువ లేకుండా పోయిందని గుర్తుచేశారు. బిజెపి, ఎన్.డి.ఏ. ప్రభుత్వాలు దేశం అభివృద్ధి చెందుతుందన్న భ్రమలను ప్రజల్లో కలిగిస్తుందన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు తగ్గించుకుంటే ప్రజలే తగిన గుణపాఠం నేర్పిస్తారని వారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం బద్వేల్ పట్టణ కార్యదర్శి ,కే , శీను , సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు , సిపిఐ ఎంఎల్ లిపరేషన్ ఏరియా కార్యదర్శి కే ,బాబు , సిపిఎం బద్వేల్ కమిటీ సభ్యులు కమిటీ సభ్యులు వీ. చిన్ని , సుబ్బరాయుడు సిపిఎం నాయకులు నాగార్జున ,మురె ప్రసాద్ ,గంప సుబ్బరాయుడు .అట్లూరు మండల సిపిఎం కార్యదర్శి రమణయ్య , ప్రసాద్ , మస్తాన్ బి ,రత్న ,సిపిఐ నాయకులు ఇమ్మానియేల్, వెంకటరమణ , జయమ్మ , నాగసుబ్బయ్య ,సుబ్బారెడ్డి ,విజయరావు ,సిహెచ్ నరసింహులు ,గంటా మహబూబ్ భాష ,తదితరులు పాల్గొన్నారు.




# నాడు జేబులు కొల్లగొట్టిన వ్యవస్థ... నేడు అదే వ్యవస్థను శాసిస్తున్న కలెక్టర్ గంధం చంద్రుడు

**నంద్యాల:జూన్=09 ప్రజాజ్యోతి( రిపోర్టర్ యస్.భాస్కర్)** గంధం చంద్రుడు (ఐఏఎస్) తన చిన్ననాటి జ్ఞాపకాలను అక్షరీకరించిన "నా సర్టిఫికెట్ కథ" కేవలం ఒక వ్యక్తిగత అనుభవం కాదు. అది ఈ దేశంలో అణగారిన వర్గాల పిల్లలు చదువు కోసం, ఒక చిన్న కాగితం ముక్క కోసం పడే ఆవేదనకు, వ్యవస్థలోని అవినీతి కోరలకు అద్దం పట్టే ఒక సజీవ సాక్ష్యం. ఏపీ క్యాడర్ ఐఏఎస్ అధికారి గంధం చంద్రుడు తన ఫేస్‌బుక్ వాల్ పై రాసుకున్న ఈ కథ చదువుతుంటే ఎవరికైనా కన్నీళ్లు ఆగవు. వ్యవస్థలోని అవినీతి ఒక చిన్నారి చదువుపై, ఒక పేద కుటుంబంపై ఎలాంటి మానసిక క్షోభను మిగులుస్తుందో ఆయన మాటల్లోనే... నా సర్టిఫికెట్ కథ: నిప్పుల దారిలో నవోదయ స్వప్నం అది 1992వ సంవత్సరం. కర్నూలు జిల్లా కొలిమిగుండ్ల మండల రెవెన్యూ కార్యాలయం తీవ్రమైన మండుటెండల మధ్యాహ్న సమయంలో ఉంది. ఆఫీసు ఎదురుగా పది మీటర్ల దూరంలో ఒకే ఒక్క తుమ్మ చెట్టు ఉంది. ఎండ తీవ్రతకు ఆ చెట్టు ఆకులు కూడా ముడుచుకుపోయి, సరిగ్గా నీడను కూడా ఇవ్వలేకపోతున్నాయి. చుట్టుపక్కల ఎటు చూసినా ఎండమావులు తప్ప మరో నీడ జాడ లేదు. ఆ చెట్టు కింద ఉన్న ఒక చిన్న నాపరాతి అరుగు మీద పదకొండేళ్ల ఒక పల్లెటూరి బాలుడు కూర్చుని ఉన్నాడు. ఆకలి దంచేస్తోంది, ఎండ నిప్పులు కురిపిస్తోంది. కానీ ఆ బాలుడి కళ్లు మాత్రం ఆఫీసు గుమ్మం వైపే చూస్తున్నాయి. ఏ నిమిషంలోనైనా లోపల నుంచి తన పేరు పిలుస్తారేమోనన్న ఆశతో ఉన్న ఆ అబ్బాయే గంధం చంద్రుడు. ఐదో తరగతి విజేత.. ఏడు రూపాయల ప్రయాణం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఒక పెద్దాయన వచ్చి ఆ అరుగు మీద కూర్చుంటూ, ఏం నాయనా ఇక్కడ కూర్చున్నావు, ఏం పని అని అడిగాడు. కులం సర్టిఫికెట్ కోసం వచ్చాను పెద్దాయన, అప్లికేషన్ పెట్టి నెల దాటింది, ఈరోజు ఇస్తామని మా ఊరి తలారి చెబితే వచ్చాను అన్నాడు చంద్రుడు. మరి మీ అమ్మానాన్నలు రాలేదా, ఒక్కడివే వచ్చావేం అని ఆయన అడగగా, వాళ్లు కూలి పనికి వెళ్లారు పెద్దాయన, నేను ఐదో తరగతి పాసయ్యాను, నవోదయ స్కూల్ ఎంట్రన్స్ రాస్తే సీట్ వచ్చింది, జాయిన్ అవ్వాలంటే సర్టిఫికెట్లు అన్నీ ఒరిజినల్స్ తీసుకురావాలని లెటర్ వచ్చింది, అందుకే ఒక్కడినే వచ్చాను అని సమాధానమిచ్చాడు. ఆ ముందు రోజు రాత్రి ఇంట్లో జరిగిన ముచ్చట చంద్రుడి మనసులో కదలాడింది. తండ్రి కూలి పని నుంచి రాగానే, నాన్న నవోదయ స్కూల్లో చేరాలంటే సర్టిఫికెట్లు కావాలంట, నువ్వు వస్తావా అని అడిగాడు. తండ్రి నిస్సహాయంగా, నేను పనికి పోకపోతే ఇల్లు గడవదు కదరా, నువ్వే వెళ్లగలవా అన్నాడు. వెళ్తాను నాన్న, పేరుసోముల నుంచి తిమ్మనాయునిపేటకు రూపాయిన్నర, అక్కడి నుంచి కొలిమిగుండ్లకు రెండు రూపాయలు, రానుపోను ఏడు రూపాయలు అవుతుందని కొడుకు లెక్క చెప్పాడు. తండ్రి తన చెమట చుక్కల సంపాదన నుంచి ఒక పది రూపాయల నోటు తీసి చంద్రుడి చేతిలో పెడుతూ, డబ్బులు జాగ్రత్త నాయనా, మధ్యాహ్నం ఏదైనా కొనుక్కు తిను అన్నాడు. ఉదయాన్నే నిక్కరు జేబులో ఆ పది రూపాయల నోటును గుండెలా దాచుకుని, బస్సెక్కి కొలిమిగుండ్ల ఆఫీసుకు చేరుకున్నాడు చంద్రుడు. టికెట్లు పోగా జేబులో ఐదు రూపాయల నోటు, ఒకటిన్నర రూపాయి చిల్లర మిగిలాయి. వినీతి రాబందుల నీడలో ఆఫీసులో క్లర్క్‌ను అడిగితే, ఎంఆర్ఓ బయటకు వెళ్లారు, వచ్చేవరకు వేచి ఉండమన్నాడు. సమయం కరుగుతోంది. ఒంటి గంట, రెండు, మూడు, నాలుగు అయింది. ఆకలి కడుపును నలిపేస్తోంది. చెప్పులు లేని కాళ్లు ఆ కాలుతున్న నాపరాతి బండపై పొక్కులుక్కుతున్నాయి. కానీ చంద్రుడు అక్కడి నుంచి కదలలేదు. ఒకవేళ తను తినడానికి బయటకు వెళ్లినప్పుడు ఎంఆర్ఓ వచ్చి వెళ్లిపోతే, సర్టిఫికెట్ దొరకకపోతే నవోదయ సీటు పోతుందనే భయమే అతడిని ఆ ఎండలో నిలబెట్టింది. ఆఫీసు బయట తెల్లబట్టలు వేసుకున్న ఒక దళారీ కుర్చీలో దర్జాగా కాలు మీద కాలేసుకుని కూర్చుని ఉన్నాడు. జనాలు ఆయన ముందు చేతులు కట్టుకుని నిలబడుతున్నారు. మధ్యాహ్నం మూడున్నర ప్రాంతంలో ఎంఆర్ఓ వచ్చారు. అంతవరకు దర్జాగా కూర్చున్న ఆ తెల్లబట్టల వ్యక్తి ఒక్క ఉదుటున లేచి, నడుం వంచి వినయంగా నమస్కారం పెట్టాడు. అధికారం ముందు మోకరిల్లే వ్యవస్థ రూపం అది. చంద్రుడు ఆశగా మళ్లీ లోపలికి వెళ్లాడు. ఈసారి అక్కడ ఉన్న బిళ్ల బంట్రోతు అడ్డుపడ్డాడు. నీం పని అయిపోయిందిలే కానీ, ఏమన్నా తెచ్చావా అన్నాడు సైగ చేస్తూ. పదకొండేళ్ల చంద్రుడికి ఆ మాటల అర్థం కాక నిశ్శబ్దంగా నిలబడ్డాడు. డబ్బులు తెచ్చావా లేదా అని బంట్రోతు గద్దించాడు. చంద్రుడు సమాధానం చెప్పకపోవడంతో కోపంగా చంద్రుడి ఫైలును పక్కన పడేసి, మిగతా వాళ్లకు సంతకాలు అయిన సర్టిఫికెట్లు ఇవ్వడం మొదలుపెట్టాడు. అక్కడ దారుణం జరుగుతోంది. ఒక్కొక్కరి నుంచి ఒక్కో పద్ధతిలో లంచం వసూలు చేస్తున్నాడు ఆ బంట్రోతు. కొందరిని గోడ చాటుకు తీసుకెళ్లి డబ్బులు తీసుకుంటున్నాడు, కొందరితో చేతిలో చెయ్యి కలిపి నోట్లు నొక్కుతున్నాడు. ఆకలి, ఎండ, నిస్సహాయత తట్టుకోలేక చంద్రుడు మళ్లీ ధైర్యం చేసి, అయ్యా నా సర్టిఫికెట్ ఇవ్వండి అని అడిగాడు. సరే ఇటు రా అన్నాడు బంట్రోతు. దగ్గరికి వెళ్లడమే ఆలస్యం, ఆ బంట్రోతు రాక్షసంగా చంద్రుడి చొక్కా జేబులో చెయ్యి పెట్టేశాడు. అందులో ఉన్న ఐదు రూపాయల నోటును, చిల్లరను లాగేసుకున్నాడు. చంద్రుడు వెనక్కి జరిగి, చేతిని అడ్డుపెట్టేలోపే ఆ ఘోరం జరిగిపోయింది. ఆ తర్వాత స్టూల్ మీద సర్టిఫికెట్ పెట్టి, సీలు వేసి, ఇదిగో నీ సర్టిఫికెట్ తీసుకో అంటూ విసిరేశాడు. సర్టిఫికెట్ చేతికొచ్చిందన్న సంతోషం కంటే, తండ్రి కష్టపడి దాచిన ఆఖరి పైసాను కూడా ఆ రాబందు లాగేసుకుందన్న వేదన చంద్రుడిని కుదిపేసింది. కళ్లలో నీళ్లు తిరిగాయి. ఆ బంట్రోతు కరిగి కనీసం ఇంటికి వెళ్లడానికి బస్సు ఛార్జీ అయినా ఇస్తాడేమోనని ఆశగా చూశాడు. కానీ ఆ కసాయికి లంచాల వేటలో వేరే ధ్యాస లేదు. ఆకలి పరుగు... చీకటి ప్రయాణం అప్పటికే సమయం సాయంత్రం ఐదున్నర అవుతోంది. జేబులో ఒక్క పైసా లేదు. కడుపులో ఆకలి మంటలు ఎగసిపడుతున్నాయి. సొంత ఊరైన కోటపాడుకు వెళ్లాలంటే బస్సు ఛార్జీలు లేవు. అప్పుడు చంద్రుడికి కొలిమిగుండ్ల నుంచి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న బెలుం గ్రామంలో నివసించే మేనత్త చిన్న సుబ్బమ్మ గుర్తొచ్చింది. ఇక ఆలస్యం చేయలేదు. సర్టిఫికెట్‌ను జాగ్రత్తగా చుట్టి జేబులో పెట్టుకుని కాళ్లకు పని చెప్పాడు. ఆ దారి నాపరాళ్ల గనుల దారి. సాయంత్రం ఐదు దాటితే అక్కడ మనుషులెవరూ ఉండరు. దారి పొడుగునా గతుకులు, నిర్మానుష్యం తాండవిస్తోంది. చీకటి పడుతోంది, భయం గుండెను పిండేస్తోంది. ఆకలితో శరీరం సహకరించడం లేదు. అయినా చంద్రుడు ఆగలేదు. కొద్దిసేపు పరుగు, ఆయాసం వస్తే కొద్దిసేపు నడక, మళ్లీ పరుగు తీశాడు. గుండెను, సర్టిఫికెట్‌ను అరచేతిలో పెట్టుకుని శ్వాస ఆగిపోయేలా పరిగెత్తాడు. రాత్రి ఆరున్నర ప్రాంతంలో బెలుంలో ఉన్న అత్తగారింటికి చేరుకున్నాడు. దుమ్ము కొట్టుకుపోయిన శరీరం, ఎండిపోయిన పెదవులు, మాట్లాడటానికి కూడా లేని ఓపికతో ఉన్న చంద్రుడిని చూసి మేనత్త ఆశ్చర్యపోయింది. ఒక్కడివే వచ్చావా నాయనా అంటూ నీళ్లిచ్చింది. గబగబా నీళు తాగి మంచం మీద కూలబడ్డాడు. మధ్యాహ్నం తిన్నావా రా అని అత్త అడగగా, లేదు అత్తా, కొలిమిగుండ్ల నుంచి నడుచుకుంటూ, పరిగెత్తుకుంటూ వచ్చాను అని చెప్తుంటే చంద్రుడి కళ్లలో నుంచి కన్నీళ్లు ధారగా కారాయి. జరిగిందంతా విని ఆ అత్త మనసు ద్రవించిపోయింది. వ్యవస్థను శాపిస్తూ, ఏడుస్తూనే చంద్రుడిని గుండెలకు హత్తుకుంది. అన్నం తినిపించి, రాత్రంతా ఆ చిన్నారి కాలి నొప్పులు తగ్గేలా కాళ్లు పిసికింది. కోటపాడులో కన్నీటి రాత్రి మరుసటి రోజు ఉదయం చంద్రుడు అత్త దగ్గర డబ్బులు తీసుకుని సొంత ఊరికి చేరాడు. కానీ ఆ ముందు రోజు రాత్రి వాళ్ల ఇంట్లో జరిగిన నరకం అప్పుడు తెలిసింది. రాత్రి ఏడు గంటలకు తండ్రి కూలి పని ముగించుకుని ఇంటికి వచ్చాడు. చిన్నోడు రాలేదా అని భార్యను అడిగాడు. ఇంకా రాలేదు అనగానే, ఆకలి, అలసట మరిచి భుజాన తువ్వాలు వేసుకుని బస్టాండుకు పరిగెత్తాడు. తిమ్మనాయునిపేట నుంచి వచ్చే ఆఖరి బస్సు రాత్రి ఎనిమిది గంటలకు వచ్చింది. ఊరి వాళ్లు దిగారు కానీ అందులో చంద్రుడు లేడు. దిగిన వాళ్లందరినీ ఆత్రుతగా అడిగాడు, అందరి నుంచీ చూడలేదు అనే సమాధానమే వచ్చింది. రాత్రి తొమ్మిది గంటల వరకు బస్టాండులోనే పిచ్చివాడిలా ఎదురుచూశాడు ఆ తండ్రి. ఆ రోజుల్లో ఫోన్లు లేవు, సమాచారం తెలుసుకునే మార్గం లేదు. వేరే బండి మాట్లాడుకుని వెళ్దామంటే అంత స్తోమత లేదు. దిక్కుతోచని స్థితిలో ఏడుస్తూ ఇంటికి వచ్చాడు. తండ్రి ఒక్కడే రావడం చూసి తల్లి గుండె పగిలిపోయింది. పిల్లోడు వస్తే అందరం కలిసి తిందాం అని వండిపెట్టిన అన్నం అలాగే ఉండిపోయింది. ఆ రాత్రంతా ఆ దంపతులకు కంటిమీద కునుకు లేదు. తల్లి బయటకు ఏడుస్తుంటే, తండ్రి గుండెల్లోనే ఏడుస్తూ భార్యకు ధైర్యం చెప్పాడు. మరుసటి రోజు మధ్యాహ్నం చంద్రుడు క్షేమంగా ఇల్లు చేరేవరకు ఆ తల్లిదండ్రులు ఒక్క ముద్ద కూడా నోట్లోకి తీసుకోలేదు. ఆ కన్నీళ్లే ఒక కలెక్టర్ ని సృష్టించాయి ఒక నిరుపేద బాలుడి ఐదు రూపాయల నోటును దోచుకున్న ఆ ఆఫీస్ బంట్రోతు, ఆ రోజు కేవలం ఒక చిన్నపిల్లాడి జేబును మాత్రమే కొల్లగొట్టలేదు, ఆ బాలుడి ఆత్మగౌరవాన్ని గాయపరిచాడు. కానీ ఆ రోజు కారిన కన్నీళ్లు వృథా పోలేదు. ఆకలితో, భయంతో నాపరాళ్ల బాటలో చంద్రుడు పెట్టిన ప్రతి అడుగూ భవిష్యత్తులో అతను సాధించబోయే ఐఏఎస్ విజయానికి పునాది రాళ్లయ్యాయి. వ్యవస్థలోని అవినీతిని చూసి భయపడి పారిపోకుండా, అదే వ్యవస్థను శాసించే స్థానానికి ఎదగాలనే పట్టుదలను ఆ ఐదు రూపాయల దొంగతనం చంద్రుడిలో నూరిపోసింది. అందుకే గంధం చంద్రుడు కలెక్టర్ అయ్యాక కూడా, ఆఫీసులకు వచ్చే సామాన్యుల పట్ల, ముఖ్యంగా సర్టిఫికెట్ల కోసం వచ్చే విద్యార్థుల పట్ల ఎంతో మానవత్వంతో వ్యవహరించేవారు. అది ఆయన సొంత అనుభవ పాఠం.



# దుర్గమ్మ వార్షికోత్సవంలో

పాల్గున్న ఎమ్మెల్యే ఎంజీఆర్.



**ప్రజాజ్యోతిరిపోర్టర్ :- యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం సీతారాంపల్లి గ్రామంలో గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం మండలం సీతారాంపల్లి గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారి వార్షికోత్సవ మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామాలు అన్ని విధాలా అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,భక్తులు పాల్గొన్నారు.

# రజస్వల మహోత్సవంలో

పాల్గున్న ఎమ్మెల్యే ఎంజీఆర్.

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం లుకలాపు వారి రజస్వల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో గల అచ్యుతాపురం వీధికి చెందిన లుకలాపు రామినాయుడు – రమ్య దంపతుల కుమార్తె శశిరేఖ రజస్వల మహోత్సవంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు . ఆయనతోపాటు నాయకులు, కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

# చంద్ర బాబు వెన్నుపోటుకు రెండేళ్లు




**బనగానపల్లె :జూన్=09 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణం ూ.ూ ఫంక్షన్ హాల్ నందు చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా చర్చా వేదిక నిర్వహించి ఆర్ట్ గ్యాలరి ప్రదర్శించి నల్ల బెలూన్ లను వదిలి నిరసన వ్యక్తం చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చంద్రబాబు వెన్నుపోటు పొడిచి ప్రజలకు రెండేళ్లు అయితే మామను వెన్నుపోటు పొడిచి పార్టీకి వెన్నుపోటు పొడిచి 30 ఏళ్లు అయిన చంద్రబాబు... డైవర్షన్ పాలిటిక్స్ చేస్తు పబ్బం గడుపుకొంటున్న కూటమి ప్రభుత్వం...సంబంధం లేని విషయాల్లో జైళ్లకు పంపించిన సంస్కృతి కూటమి నైజం..ఈకార్యక్రమంలో అత్తార్ జాహీద్ హుస్సేన్,గుండం నాగేశ్వర్ రెడ్డి,సిద్ధంరెడ్డి రామ్ మోహన్ రెడ్డి,బీవీ నాగార్జున రెడ్డి,అబ్దుల్ ఫైజ్, సన్నల జనార్ధన్ రెడ్డి,తోట బుచ్చిరెడ్డి,అంబటి రవి రెడ్డి,కునుకుంట్ల రామన్న,శ్రీనివాస నాయక్,అనిల్,పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి, వాయునంద గౌడ్ ,కునుకుంట్ల హరి,సుబ్బుతల్లం, క్రైప ప్రతాప్ రెడ్డి,సూర కిషోర్ కుమార్,నీలి శ్రీనివాసులు,చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి,గడ్డం అమీర్,చెరువుపల్లె పుల్లయ్య ,సూర్యనారాయణ రెడ్డి, సునార్ ఎక్బాల్, ధని కొండ నాగేశ్వర్ రెడ్డి,రాంభూపాల్ రెడ్డి,మాజీ వార్డు మెంబర్ సూరి,ఎంపిటిసి వెంకట సుబ్బయ్య,పోలూరు కృష్ణ,మీరెసెన్ అబ్బాస్,హైదర్, కటికవాని కుంట మోహన్ రెడ్డి,గౌండా సుబ్బయ్య,గౌండా మహబూబ్ బాషా,గౌండా వలి, సాదక్ హుస్సేన్,ఖానిక్,మెకానిక్ అబెద్,ఆస్థాన ఖమర్ అబ్బాస్,మమ్మదా, చౌడయ్య ,చెరువుపల్లె గని,వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగ రంగా వైబోవంగా శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల పండుగా



**బనగానపల్లె( అవుకు) ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండల కేంద్రం నందు అంగ రంగా వైభవంగా జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల పండుగా సందర్భంగా, అదే గ్రామానికి చెందిన మద్దిలేటి గౌడ్ గారి ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలిలి

**నీట్ పేపర్ లీకేజీ పై సమగ్రమైన విచారణ జరిపి నేరస్థలపై కఠినమైన చర్యలు తీసుకోవాలిలి**

**ఎన్,టి,ఏ ను రద్దు చేయాలి**




**ఆళ్లగడ్డ:జూన్=09 ప్రజాజ్యోతి** ఎస్ఎఫ్ఐ, ఆళ్లగడ్డ మండల కమిటీ ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలి మధ్య నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల్ కార్యదర్శి లతీఫ్ మాట్లాడుతూ... మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం విద్య వ్యాపారం చేయడమే లక్ష్యంగా పెట్టుకొని దేశవ్యాప్తంగా అనేక మైనటువంటి ప్రముఖ పరీక్షలు సందర్భంగా పేపర్ లీకేజీ వ్యవహారం ప్రారంభిస్తుంది ఇప్పటికే దేశవ్యాప్తంగా గత 12 సంవత్సరాల కాలంలో 89 పరీక్ష పేపర్లు లీక్ కావడం జరిగింది 48 పరీక్షలు రీ ఎగ్జామ్స్ నిర్వహించడం జరిగింది దేశవ్యాప్తంగా ఎంతో ప్రాముఖ్యత కలిగినటువంటి నీట్ పరీక్ష 23 లక్షల మంది విద్యార్థులు రాస్తే చివరికి పరీక్ష లీకేజ్ అయిందని పరీక్ష రద్దు చేయడం జరిగింది దీని కారణంగా దేశవ్యాప్తంగా 8 మంది విద్యార్థులు ఆహాత్మకు పాల్పడడం జరిగింది దానితోపాటు దేశంలో 23 లక్షల మంది విద్యార్థులు నష్టపోవడం జరిగింది గతంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్,టి,ఏ)అనేకమార్లు పేపర్ లీక్ చేస్తున్నప్పటికీ దీని వెనకాల అనేకమంది కేంద్ర మంత్రులు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర గారు ఉన్నప్పటికీ దీనిపై సమగ్రమైన విచారణ జరపడం గాని లేదా చర్యలు తీసుకోవడంలో కానీ కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విప్లవం కావడం జరిగింది . ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి నీట్ పరీక్ష లీకేజ్ పై సమగ్రమైన విచారణ చేసి దోషులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి అదేవిధంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన గారు వెంటనే రాజీనామా చేయాలి భారతదేశ విద్య రంగా వ్యవస్థను కాపాడాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఆళ్లగడ్డ మండల్ కమిటీ డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా రాజ్యాంగం లో ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్ర ప్రభుత్వం గుత్తాధిపత్యం చాలా ఇస్తూ విద్యావ్యవస్థను రోజురోజుకు తీవ్రంగా నష్టం చేస్తూ రాష్ట్రాల హక్కులు కాలు రాస్తుంది దీనికి ప్రత్యేక నిదర్శనం ఉమ్మడి జాబితాలో ఉండాల్సినటువంటి నీటి పరీక్షను రాష్ట్రానికి ఎటువంటి సంబంధం లేకుండా పూర్తిగా కేంద్రం నిర్వహిస్తుంది ఈ విధంగా కాకుండా ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంగా నీటి పరీక్ష నిర్వహించుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలి రాష్ట్రాల హక్కులు కాపాడాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఆళ్లగడ్డ మండల కమిటీ డిమాండ్ చేయడం జరిగింది . అదే విధంగా గతంలో సీబీఎస్ఈ పరీక్ష పేపర్ల పరిశీలన విషయంలో అనేక అవినీతి అక్రమాలు జరిగినప్పటికీ ఈ అంశంపై సమగ్రమైన దర్యాప్తు సీబీఐకు అప్పజెప్పడంలో కేంద్ర ప్రభుత్వం వెనుక వేస్తుంది దీనిపై కేంద్ర ప్రభుత్వం స్వస్థత ఇవ్వాలి అదే విధంగా దేశంలో ప్రముఖమైనటువంటి అనేక సెంట్రల్ యూనివర్సిటీలో చదువు చదువుతున్న వారు దేశంలో అనేక విభాగాల్లో ముందడుగులో ఉన్నారు అలాంటి సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహిం చేటువంటి సి యు ఈ టి యూజీ టెస్ట్లు పరీక్ష మూడు రోజులు ఉందన్న సమయంలో పరీక్ష రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటన ఇవ్వడం జరిగింది . ఇది కేవలం సెంట్రల్ యూనివర్సిటీలో కేంద్ర విద్యా శాఖ మంత్రి లాబింగ్ వ్యవహారాల నిర్వహించుకోవడం కోసం వారి అవినీతి అక్రమాలు జోబులు నింపుకోవడం కోసం సి యు టి యు యూజీ పరీక్షను రద్దు చేయడం జరిగింది వెంటనే సి యు ఈ టి యూజీ ఎంట్రన్స్ టెస్ట్లు నిర్వహించాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఆళ్లగడ్డ మండల కమిటీ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సుభాష్, వలి, రాజేష్, అజయ్, దిలీప్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్ ప్రజలపై భారాలు మోపడం పనిగా పెట్టుకుంది

**సిపిఎం పార్టీ , ప్రజా సంఘాలు**




**కోవెలకుంట్ల:జూన్=09 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల పట్టణంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మరియు రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం సామాన్య ప్రజలపై పెట్రోల్ ,డీజిల్ ,గ్యాస్ ధరలు ,ఎరువుల ధరలు ఇతర బారాలు మోపుతున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష పార్టీలు ఇతర ప్రజా సంఘాలు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గ్రామపంచాయతీ సర్కిల్ నందు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సుధాకర్ ,పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు కరీం బాషా, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డే సుబ్బరాయుడు ,రాయలసీమ విద్యార్థి సంఘం అధ్యక్షుడు బి ఓబులేసు, యుటిఎఫ్ మాజీ మండల అధ్యక్షుడు వెంకటేశం ,రిటైర్డ్ ఏపీవో గంగన్న , దళిత సంఘం రాష్ట్ర నాయకులు మధుబాబు, రామసుబ్బయ్య, దేవరాజు, ఆటో యూనియన్ నాయకులు రఘు లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పేద, సామాన్య ప్రజలపై వివిధ రకాలుగా భారాలు మోపి చాలా ఇబ్బందులకు గురి చేస్తుందని వారు తీవ్రంగా విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం కేంద్రం పెంచుతున్న పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలు ,ఎరువుల ధరలు నియంత్రణలో పూర్తిగా విఫలమైందని వారు అన్నారు. తక్షణమే పెంచిన ధరలు తగ్గించాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు కలుపుకొని ప్రజలతో మమేకమై పెద్ద ఎత్తున పోరాటాన్ని నిర్వహిస్తామని వారు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మరియు ప్రజా సంఘాల నాయకులు రాములమ్మ, త్యాగరాజు, రామకృష్ణ ,శ్రీకాంత్ ,నరసింహులు, రమేషు ,రాజు, మురళి ,ప్రమిలమ్మ అచ్చమ్మ, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి





**-ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు -**

**బుట్టాయగూడెం జూన్09(ప్రజాజ్యోతి):** యువత విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బొరగం శ్రీనివాసులు పిలుపునిచ్చారు.బొరగం శ్రీనివాసులు మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. దీనిలో భాగంగా ఇటీవల వివిధ కారణాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని,పెద్దలను కోల్పోయిన కుటుంబాలను కలిసి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పాలకుంట గ్రామా నికి చెందిన సరియం జయరాజును పరా మర్శించారు. పాలకుంట జలగం రాంబాబు మాస్టర్ తండ్రిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.నందాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బిర్రం నాగభూషణం ను పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం నిమ్మలగూడెంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్కు బొరగం శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి మ్యాచ్ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు,క్లస్టర్ ఇంచార్జ్ బాడిస ముత్యాలరావు,?యూనిట్ ఇంచార్జ్ దెయ్యాల కృష్ణమోహన్,?మండల కోశాధికారి మడి సోమరాజు,పూణెం మల్లేశ్వరరావు, రమేష్, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత పాల్గొన్నారు.

# బాల్య వివాహాల వల్ల అనేక నష్టాలు

**బుట్టాయగూడెం జూన్09(ప్రజాజ్యోతి):** బాల్య వివాహాలు చేయకూడదని,చేసుకోకూడదని అంగన్వాడి సూపర్వైజర్ ఝాన్సీ పేర్కొన్నారు. కిషోరి వికాసం అనే వేసవి సెలవుల శిక్షణా కార్యక్రమం మే ఒకటో తారీకున ప్రారంభమయ్యి జూన్ తొమ్మిదో తారీఖు 12 కార్యక్రమాలు జరిగాయని సూపర్వైజర్ ఝాన్సీ తెలిపారు.దీనిలో భాగంగా మంగళవారం ముగింపు కార్యక్రమం బుట్టాయిగూడెం 3 అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాల్యవివాహాల నిరోధం,బాలికల భద్రత, విద్యా ప్రోత్సహం వంటి అంశాలపై కిశోర బాలికలకు బాలురకు సూపర్వైజర్ ఝాన్సీ అవగాహన కల్పించారు.కిశోర బాలికలకు బాల్యవివాహాల వల్ల వచ్చే ఇబ్బందులు గురించి షార్ట్ ఫిలిం వేసి చూపించారు.ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరానికి పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయన్నారు.



ప్రతీ ఒక్క విద్యార్థిని ప్రీస్కూల్,అంగన్వాడీ కేంద్రంలో జాయిన్ చేయాలన్నారు.ఫైవ్ ప్లస్ చిల్డ్రన్ ని ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే జాయిన్ చేయాలని ఇందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమానికి అంగన్వాడీ కార్యకర్తలు,కిశోర బాలికలు, బాలురు,తల్లులు హాజరైనారు.

# ఆర్టీసీ బస్సు నడవాలంటే ప్రజలు తోయాల్సిందే



**బనగానపల్లె :జూన్=09 ప్రజాజ్యోతి** ఆర్టీసీలో కాలం చెల్లిన బస్సులు కొనసాగుతూనే ఉన్నాయి. బస్సు నడవాలంటే.. తోయాల్సిందే.. అన్న పరిస్థితులు నెలకొంటున్నాయి. సోమవారం కొలిమిగుండ్ల మండలంలోని పెట్నికోట సమీపంలో బనగానపల్లె - తాడిపత్రి రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్సు నిలిచిపోయింది. బస్సు స్టార్ట్ కాకపోవడంతో ప్రయాణికులు దిగి తోయాల్సి వచ్చింది. దీంతో ప్రయాణికులు గంటల తరబడి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంచి బస్సులను ఆర్ టీ సి నడపాలని ప్రజలు కోరుతున్నారు.

# 100 మంది గర్భిణీ స్త్రీలకు ఉచిత పౌష్టికాహారం అందజేసిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె :జూన్=09 ప్రజాజ్యోతి** బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో మంత్రి శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి గారి ఆదేశాల మేరకు 100 మంది గర్భిణీ స్త్రీలకు ఉచిత పౌష్టికాహారం అందజేశారు. ప్రతి నెల 9వ తేదీన సొంత నిధులతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా తల్లుల ఆరోగ్యం, బిడ్డ ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం అందించడం లక్ష్యమని ఆమె తెలిపారు. రక్తహీనత, పోషకాహార లోపం వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి గర్భధారణ సమయంలో సరైన ఆహారం తీసుకోవాలంటూ గర్భిణీలకు సూచనలు ఇచ్చారు.

# డోన్, ,Y S R పార్టీ,బ్లాక్ బెలూన్స్ పైకి ఎగిరివేత, టిడిపి,కూటమి సూపర్ సిక్స్ ఫెయిల్యూర్ సందర్భంగా,



**డోన్ (ప్రజా జ్యోతి) జూన్ 9**నంద్యాల జిల్లా డోన్ టౌన్ నందురాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిఆదేశాల మేరకు మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు పూర్తవుతున్న ప్రజలకు సూపర్ సిక్స్ ఆరు హామీలు నెరవేర్చకపోయినా గొప్పలు చెప్పుకుంటూ, ఇూజ రిక్రూట్మెంట్ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం లేదు 18 ఏళ్ల నిండిన మహిళలకు 1500 నెలకు లేవు ఈ కార్యక్రమంపై డోన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు నిరసన తెలుపుతూ బ్లాక్ బెలూన్ ఎగరవేయడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్నవారు. రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు పార్టీ ఆఫీసు ఇంచార్జినంద్యాల జిల్లా బూత్ కన్వీనర్ల అధ్యక్షులు ఎద్దుల రాజేంద్రనాథ్ రెడ్డిపట్టణ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి , డోన్ ఎజూజూ రేగంటి రాజశేఖర్ రెడ్డి వాలంటరీ విభాగ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్ మండల అధ్యక్షులు సోమేశ్ యాదవ్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ సప్తశైలా రాజేష్ మాజీ వైస్ చైర్మన్ జాకీర్,మల్యాల శ్రీనివాస్ రెడ్డి కుమ్మరి రాజు నియోజకవర్గ బూత్ కన్వీనర్ అధ్యక్షులు దొరపల్లె చిరంజీవి వెంకటనాయనపల్లి రాజు, వడ్డే రంగస్వామి, ప్యాపిలి మండలం రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు మెట్టుపల్లి వెంకటేశ్వర్ రెడ్డి చిట్టి రెడ్డి ప్యాపిలి నాయకులు కార్యకర్తలు,బేతంచర్ల మండల నాయకులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారని తెలిపారు,

# చెప్పేవి శ్రీరంగనీతులు!..చేసేవన్నీ దోపిడీపనులే!..

### సి.పి.ఎం,పార్టీ ఆధ్వర్యంలో!..
### పెంచిన ఇంధనధరలపై రేఖపల్లి సెంటర్లో భారీ ధర్నా!..
### రేఖపల్లి జంక్షన్‌లో"ఆటో" లాగుతూ!..
### గ్యాస్ బండ' మోస్తూ వినూత్ననిరసన!..





**వి.ఆర్.పురం,జూన్9(ప్రజాజ్యోతి ప్రతినిధి)** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజాకంటక విధానాలపై రాష్ట్ర వామపక్షాల పిలుపులో భాగంగా, వరరామచంద్రాపురం, లోని,రేఖపల్లి, సెంటర్లో సి.పి.ఎం,పార్టీ శ్రేణులు,ధర్నా కార్యక్రమం చేపట్టి కథంతొక్కాయి.పెంచిన పెట్రోల్, డీజిల్,వంట గ్యాస్, నిత్యవసర సరుకులుధరలకు నిరసనగా, మంగళవారం రేఖ పల్లి జంక్షన్ లోని అమరవీరుల స్థూపం వద్ద సి.పి.ఎం, పార్టీ,ఆధ్వర్యంలో ఉధృత రాస్తారోకతో పాటు నిరసన ప్రదర్శన చేపట్టారు.సామాన్యుడి,నడ్డి విరుస్తూ తాజాగా వంట గ్యాస్‌పై పెంచిన రూ.29 రూపాయల, ధరను, తక్షణం రద్దుచేయాలని, కృష్ణా-గోదావరి బేసిన్‌లో లభ్యమ వుతున్న సహజ వనరుల్లో ఆంధ్రప్రదేశ్‌కు 50%వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నినదించారు.ఈ సందర్భంగా కార్యకర్తలు భుజాలపై గ్యాస్ బండలుమోస్తూ,తాడుతో ఆటోలను లాగుతూ ప్రభుత్వాల దోపిడీని ఎండగట్టారు. కార్పొరేట్లకు సబ్సిడీలు,సామాన్యుడిపై బాదుడాని, సి.పి.ఎం, పార్టీ జిల్లా సున్నం రాజులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నిరసనకార్యక్రమంలో సి.పి.ఎం,పార్టీ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు, మాట్లాడుతూ,"కేంద్రప్రభుత్వంపై నిప్పులుచెరిగారు. దేశంలో సామాన్య ప్రజలపై ఎడా,పెడా, ధరలభారం మోపడంఅత్యంత దుర్మార్గమన్నారు. అంతర్జా తీయంగా ఇజ్రాయిల్,ఇరాన్ యుద్ధాన్ని సాకుగాచూపిస్తూ ఇప్పటికే చమురుధరలను ఆకాశానికి చేర్చారని,గతంలో ఎన్నడూలేని విధంగా,లీటర్ పెట్రోల్,డీజిల్‌పై ఏకంగా రూ.8 పెంచి ప్రజల రక్తాన్ని తాగుతున్నారని మండిపడ్డారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను ఏకంగా రూ.1300 పెం చేసి వ్యాపారాలను దెబ్బతీశారని, ఇప్పుడు ఇళ్లల్లో వాడే ఎల్.పీ.జీ, సిలిండర్‌పై రూ.29 బాదడం పాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్టని, ధ్వజ మెత్తారు. "పేదవాడు వాడేగ్యాస్ ధరలు పెంచుతూ, ధనవంతులు, కార్పొరేట్లు ప్రయాణించే విమాన ఇంధనం ధరలను తగ్గించడం ఏరకమైన న్యా యం"అని ఆయన ప్రశ్నించారు.విమానయాన సంస్థలకు సబ్సిడీల రూపంలో మోడీ ప్రభుత్వం రూ.10,000 కోట్లు ధారాదత్తం చేసిందని లెక్కలతోసహా ఎండగట్టారు. మోడీ 'జీడీపీ' అంటే, గ్యాస్,డీజిల్,పెట్రోల్ పెంపే!అధికారం లోకి వస్తే 'జీడీపీ') పెంచుతామని నాడు ప్రగల్భాలు పలికిన మోడీ,నేడు జీడీపీ అంటే "గ్యాస్, డీజిల్, పెట్రోల్" ధరలను పెంచడ మేననిని రూపించారని,ఎద్దేవా చేశారు. ప్రజల కుమాత్రం "విదే శీప్రయాణాలుమానేయండి. ప్రజార వాణా ను వాడండి"అని సుద్దులు చెప్పే కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు, మాత్రం విదేశీ పర్యటనలకు,ప్రచారాలకు చార్టర్డ్ ఫ్లైట్లు, హెలికాప్టర్లు వాడుతూ విలాసాలు చేస్తున్నారని దుయ్య బట్టారు.బయటకు మాత్రం సైకిళ్లుతొక్కుతూ ప్రజలను మోసం చేయడానికి ప్రచారార్భాటాలు చేస్తున్నారని మండిప డ్డారు.ఆంధ్రా గ్యాస్ గుజరాతోళ్లకా?రిలయన్స్ దోపిడీపై తీవ్ర నిరసన. మనరాష్ట్రంలో కృష్ణా,గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో లభ్యమవుతున్న అమూల్యమైన గ్యాస్,నిక్షేపాలను రిలయన్స్ కంపెనీ ఇక్కడి ప్రజలకు కాకుండా, గుజరాత్, మహారాష్ట్రలకు తరలించుకుపోతుంటే రాష్ట్ర పాలకులు చేష్టలుడిగిచూస్తున్నారని విమర్శించారు. మన గ్యాస్‌పై రాష్ట్రానికి 50% వాటా దక్కేవరకు లడాయి ఆపేది లేదని హెచ్చరించారు. ఈ ప్రజాపోరాటంలో సి.పి.ఎం,పార్టీ జిల్లా నాయకులు సోయం చిన్నబాబు,మండల కార్యదర్శి వర్గ సభ్యులు పంకు సత్తిబాబు,కారం సుందరయ్య, వడ్లది రమేష్, ఎం.పీ.టీ పూనెం ప్రదీప్ కుమార్,మండల నాయకులు తుర్రం బాబు రావు, సిరపు తాతబాబు రెడ్డి,గుండెపొడి లక్ష్మణరావు, ఆత్మకూర్ కాంతారావు, సార పాండు రాజు, కార్యకర్తలుతో పాటు పెద్ద ఎత్తున కార్మికులు,సామాన్య ప్రజలు సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్దే మాలక్ష్యం!..




**ఏజెన్సీప్రాంతంలోమెరుగైన సౌకర్యాల కల్పనే మాప్రాధాన్యం!..**

**తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..**

**వి.ఆర్.పురం,జూన్9(ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఏజెన్సీమారుమూల గిరిజనప్రాంతాల్లో సమస్యలు,తీర్చేందుకు తెలుగుదేశం ప్రభుత్వం సిద్ధంగా ఉందని,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,స్పష్టం చేశారు.మంగళవారం బూరుగువాడ,రామాపురం,బొడ్డు గుంపు, గ్రామాలలోమండల నాయకులు సుడిగాలి పర్యటన చేశారు.మండల తెలుగుదేశంపార్టీ బృందం,గిరిజనుల సమస్యలను తెలుసుకొని రంపచోడవరం నియోజకవర్గం,శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి,కి చారవాణి ద్వారా వారి స్థితిగతులను వివరించారు.బృందం సభ్యులు వివరించిన,సమస్యలువిన్న శాసన సభ్యురాలు సానుకూలంగా స్పందించి,బృందానికి ఇంత మారుమూల గ్రామంలో ఉన్నటువంటి గిరిజనులు, సమస్యలను తెలుసు కున్నందుకు అభినందనలు తెలిపారు,ఆగ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలని,ఏజెన్సీ వాసులకు,మెరుగైన సౌకర్యా లకల్పనకై మాట్లాడతానని హామీఇవ్వడం జరిగిందని తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,వివరించారు. ఈసందర్భంగా మండలఅధ్యక్షులు మాట్లాడుతూ,మాది మంచి ప్రభుత్వం,బడుగు బలహీన వర్గాలకు తోడుగా ఉండేది ఒక్క తెలుగుదేశం పార్టీనేని,సూచించారు.కౌంటర్లుఇవ్వడం మాపని కాదని అభివృద్ధి చేసి చూపించడమే మా విధానమని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాయం రామారావు, యూనిట్ ఇంచార్జ్ బీరక సూర్య ప్రకాష్ రావు,బింగి విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోలు డీజిల్ గ్యాస్ నిత్య అవసర సరుగుల పై తాసిల్దార్ కు వినతిపత్రం అందించిన కాంగ్రెస్ నేతలు



**ఎమ్మిగనూరు జూన్ 09(ప్రజాజ్యోతి):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంతరం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచుతూ సామాన్య ప్రజలపై అదనపు భారం మోపుతోందని తాసిల్దార్ కే శ్రీనివాసులకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కాసింవలి వినతి పత్రం అందించారు.జూన్ 9 వ తేది ఇంధన ధరల పెరుగుదలకు నిరసనగా ఎమ్మిగనూర్ ఎమ్మార్వోకార్యాలయం వద్ద జరిగిన ధర్నా కు సంబందించిన కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ పెరుగుదల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజల జీవనం మరింత కష్టతరంగా మారిందన్నారు.పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి, పెరిగిన ఇంధన ధరలను తగ్గించి సామాన్య ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు. 2014 తర్వాత అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వ కాలంలో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు గణనీయంగా పడిపోయాయి. అయినా దేశంలో పెట్రోల్, డీజిల్, సీ.ఎన్.జి, వంటగ్యాస్ ధరలు తగ్గించకుండా బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ ఆయిల్ కంపెనీలకు వేల కోట్లు దోచి పెట్టింది.అలాగే పెట్రోలియం ఉ త్పత్తులపై వివిధ రకాల పన్నులు వేసి ప్రభుత్వమే ప్రజలను సొమ్మును భారీగా దోచుకుందని తెలిపారు. కుదుమృతం హయంలో రెండు నెలల రోజుల్లో కేంద్ర ప్రభుత్వం డిజిల్ గ్యాస్ ధరలు పెంచడంతో అన్ని రకాల తినుబండారాలు మరియు వాహనదారులు ఆందోళన చెందుతున్నారు హోటల్లో భోజనం కూడా రేట్లు పెంచారని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు ఇలాంటి అప్పుడు ఈ ప్రభుత్వం తమ న్యాయం చేసిన నమకం లేదని వారు ఆవేదన చెందారు వచ్చే ఎన్నికల్లో ఓటు వేస్తే మోసపోతామని వారు తెలిపారు ధరలు తగ్గించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామనితెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సభ్యులు దేశాయ్ సీనియర్ నాయకులు రాజశేఖర్ ఆచారి, ఎన్ ఎస్ యు ఐ విరేష్ యాదవ్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆసిఫ్, గోనెగండ్ల సంబంధించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ధరల పెంపుపై సీపీఐ ఆందోళన.. జిన్నగట్టులో మిన్నంటిన నిరసన!

**పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎరువుల ధరలు తగ్గించాలని డిమాండ్**

**యూరియాపై నియంత్రణ ఎత్తివేత రైతులకు నష్టం: కందుకూరి స్వర్ణ**




**ఎటపాక, జూన్ 09 (ప్రజాజ్యోతి):** పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో ఎటపాక మండలం కృష్ణవరం గ్రామపంచాయతీ పరిధిలోని జిన్నగట్టులో మంగళవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణ (శైలజ) ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.నిత్యావసర వస్తువులు, ఇంధన ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు అధికమై సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని అన్నారు. ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజలపై భారాలు మోపుతున్నాయని విమర్శించారు. రైతులు ఇప్పటికే పెరిగిన సాగు వ్యయాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఎరువుల ధరల పెంపు మరింత సంక్షోభంలోకి నెడుతోందన్నారు. యూరియాపై నియంత్రణ ఎత్తివేయడం వల్ల అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్‌కు అవకాశం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.రైతులు, కూలీలు, మధ్యతరగతి ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో సీపీఐ మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు, సీపీఐ సీనియర్ నాయకులు వల్లభనేని సత్యనారాయణ, మాజీ సర్పంచ్ భద్రమ్మ, సున్నం శ్రీను, గడ్డం వెంకటేశ్వర్లు, రవి, లక్ష్మి, అన్నపూర్ణ, సింగరాజు, చిన్నక్క, వీరమ్మ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో రైతులు, మహిళలు, గ్రామస్థులు హాజరై నిరసనకు మద్దతు తెలిపారు.

# కేంద్రం పెంచిన పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలను తగ్గించాలి.

**కేంద్రం పెంచే ధరలకు హద్దే లేదా వీటి అదుపు ఎప్పుడు?**

**జూవీ నాయకులు వీరణాల శివ నారాయణ డిమాండ్.**




**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** పేదల పై ధరల భారం మోపితే ప్రజాగ్రహం గురికాక తప్పదు అని జూవీ నాయకులు వీరణాల శివ నారాయణ తెలియారు.కేంద్రం పెంచిన పెట్రోల్ డీజల్,గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ జూవీ రాష్ట్రవ్యాప్త నిరసన పిలుపులో భాగంగా పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించాలని మైలవరం నందు సిపిఎం ఆధ్వర్యాన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ నరేంద్ర మోదీ జిడిపి పెంచుతాను అంటే ప్రజల ఆదాయ స్థితిగతులు దేశ ఆర్థిక ప్రగతి పెంచుతాడని ప్రజలు భ్రమపడ్డారని తీరా చూస్తే జి అంటే గ్యాస్, డీ అంటే డీజల్, పి అంటే పెట్రోల్ రెట్లు పెంచడం అని ప్రజలకు ఇప్పుడు అర్థం అవుతున్నదని అన్నారు.గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు అమాంతం పెంచడం వల్ల పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి జీవనం అస్తవ్యస్తంగా మారిందని దాన్ని సాధారణ స్థితికి తీసుకురావాలంటే పెంచిన ధరలను తక్షణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పశ్చిమాసియాన జరుగుతున్న యుద్ధ వాతావరణం సాకుగా చూపి కార్పొరేట్ల కు లాభాలు చేకూర్చడం కోసం ధరలను అమాంతం పెంచడం అత్యంత దుర్మార్గమని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు డీజల్ పెట్రోలు పైన విధించిన పన్నులు తగ్గించుకొని డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను అదుపులో ఉంచాలని అప్పుడే జనజీవనం సరిగ్గా సాగుతుందన్నారు.ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం కార్పొరేటు సంస్థలకు కొమ్ముకాయకుండా పేదల పై భారాలు లేకుండా చూడాలని ధరలను అదుపు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మైలవరం మండలం కార్యదర్శి కొండయ్య, నాయకులు సంజీవ రాయుడు, శంకర్,మోహన్,రాము,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు తెలుగుదేశం పార్టీ సమావేశం. అనంతగిరి మండలం.



**జూన్ 9. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండల కేంద్రంలో బుధవారం నాడు తెలుగుదేశం పార్టీ మండల కమిటీ. మరియు అనుబంధ కమిటీల సమా వేశం నిర్వహిం చడం జరుగు తుందని అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోవెరీ సుబ్బారావు తెలిపారు. సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు.

# విద్యార్థులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

## -- వైసీపీ విద్యార్థి అధ్యక్షుడు సాయికుమార్ రెడ్డి విమర్శ

**చెన్నూరు. జూన్ 9:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం కమలాపురం నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మల్ల సాయి కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. మంగళవారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. "తల్లికి వందనం" పథకం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి రూ.15 వేల చొప్పున ఇస్తామని చెప్పి, చివరకు లక్షలాది మంది తల్లులను నిరాశపరిచారని ఆరోపించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో "అమ్మఒడి" ద్వారా దాదాపు 57 లక్షల మంది తల్లుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేశారని గుర్తుచేశారు. అలాగే "జగనన్న విద్యా దీవెన", "వసతి దీవెన" పథకాల ద్వారా లక్షలాది మంది విద్యార్థులకు వేల కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సకాలంలో చెల్లించడంలో విఫలమైందని, పీజీ, డిగ్రీ, డిప్లొమా, బీటెక్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో సంవత్సరానికి నాలుగు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, రెండేళ్లలో ఎనిమిది లక్షల ఉద్యోగాలు ఎక్కడ కల్పించిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 41 ప్రకారం విడతల వారీగా లక్షలాది ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఆ హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. నీట్ పరీక్షల్లో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు అధిక కట్‌ఆఫ్ మార్కులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్న ఆయన, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రారంభించిన 17 మెడికల్ కళాశాలలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చి ఉంటే పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో మేలు జరిగేదన్నారు. ఆ అవకాశాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో లక్షలాది ఉద్యోగాలు కల్పించారని, నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఆధునికీకరించడంతో పాటు ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ బోర్డులు, పోషకాహార మెనూలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం హాస్టళ్లలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విద్యార్థి సమస్యలపై పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని సాయికుమార్ రెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థుల హక్కుల కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి (పి. పి. పి) పిఠాపురం పీఠాధిపతి పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తానని పార్టీ పెట్టి తీర కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్పందించడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. విద్యార్థులు యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ప్రజల మద్దతుతో తిరిగి అధికారంలోకి వచ్చి విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తామని సాయికుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# బాలికల కోసం"కిశోరి వికాసం"కార్యక్రమం.



**కోవెలకుంట్ల :జూన్ =09 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల పట్టణంలోని 9వ అంగన్వాడి సెంటర్ లో మంగ్లవారం కిషోరి వికాసం "కార్యక్రమంఎర్పాటు చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేర శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం శిశు సంక్షేమశాఖ వారు మాట్లాడుతూ యుక్తవయస్సు బాలికల(11-18 ఏళ్లు) నిండిన పిల్లల ఆరోగ్యంగా ఉండాలంటే స్వేచ్ఛ వివాలన్నారు ఈ కార్యక్రమంవెక్క ముఖ్య ఉద్దేశం ఎమిటంటే ఇది ఒక కీలకమైన కార్యక్రమం దీని ప్రధాన లక్ష్యం బాలికలకు విద్య ఆరోగ్యం పోషకాహారం భద్రత మరియు ఆర్థిక స్వావ లంబన పై అవగాహన కల్పించడం. బాల్య వివాహాల పై పిల్లల తల్లిదండ్రులకు ఆ వగా హన కల్పించి పిల్లలకు బాల్యవివాహాలు చేయము అని తల్లిదండ్రులతో ప్రమాణం చేయించడం జరిగినది. బాల్య వివాహం జరగని గ్రామంగా చూసుకుంటామని వారితో ప్రమాణం చేయించారు 18 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహం చేయాలి అలా కాకుండా ముందే వివాహం జరిపితే ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు అనంతరం పిల్లలుపట్ల తల్లి దండ్రులు సైబర్ నెరగాలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఎమ్మెస్ కేలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై వైఎస్ఆర్సిపి సమరభేరి





## పిఠాపురంలో వంగా గీత ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సమావేశం

**కాకినాడ జిల్లా పిఠాపురం (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, కాకినాడ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు దాడిశెట్టి రాజా పర్యవేక్షణలో మంగళవారం పిఠాపురం పట్టణంలో నియోజకవర్గ స్థాయి వైఎస్ఆర్సిపి సమావేశం ఘనంగా నిర్వహించారు. పిఠాపురం పట్టణ మున్సిపల్ కళ్యాణ్ మండపం నందు మంగళవారం ఉదయం 9:00 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశానికి పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్, రాష్ట్ర పీఏసీ సభ్యులు వంగా గీతా విశ్వనాథ్ అధ్యక్షత వహించారు. కూటమి ప్రభుత్వ 'వెన్నుపోటు' పాలన, రెండేళ్ల ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజలను వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. వైఎస్ఆర్సిపి శ్రేణులంతా సంఘటితంగా ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన నియోజకవర్గ స్థాయి సమావేశంలో పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ ముఖ్య నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ స్థాయి ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, భారీ సంఖ్యలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# టీడీపీ బలోపేతమే లక్ష్యం.. నేడు కూనవరంలో విస్తృత స్థాయి సమావేశం

## పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలి: పొడియం అప్పారావు



**కూనవరం, జూన్ 09 (ప్రజాజ్యోతి):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కూనవరం మండల విస్తృత స్థాయి సమావేశాన్ని ఈరోజు (బుధవారం) నిర్వహిస్తున్నట్లు మండల ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు తెలిపారు. మండల పార్టీ కార్యాలయంలో ఉదయం 8.30 గంటలకు సమావేశం ప్రారంభం కానుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, గ్రామ స్థాయి లో పార్టీ కార్యక్రమాల నిర్వహణ తది తర అంశాలపై సమా వేశంలో విస్తృతంగా చర్చించ ́నున్నట్లు తెలిపారు. మండలం లోని యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంచార్జీలు, గ్రామశాఖ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. పార్టీ అభివృద్ధి కోసం చేపట్టనున్న కార్యక్రమాలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నందున నాయకులు, కార్యకర్తలు సకాలంలో విచ్చేసి సమావేశాన్ని విజయవంతం చేయాలని పొడియం అప్పారావు విజ్ఞప్తి చేశారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలి

## కూనవరంలో సీపీఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, ధర్నా





**కూనవరం: జూన్ 9 ప్రజా జ్యోతి** దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు నిరంతరం పెరుగుతూ ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని, వెంటనే ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం కూనవరం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. టేకులబోరు గ్రామం నుంచి కూనవరం సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టి అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఇంధన ధరల పెంపును ఖండించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా సామాన్య ప్రజల జీవనం రోజురోజుకూ భారంగా మారుతోందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల ప్రభావం కేవలం వాహనదారులపైనే కాకుండా ప్రతి కుటుంబంపైనా పడుతోందని పేర్కొన్నారు. ఇంధన ధరలు పెరగడంతో రవాణా ఖర్చులు అధికమై నిత్యావసర వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని తెలిపారు. వ్యవసాయ రంగంపై కూడా ఇంధన ధరల పెంపు తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. డీజిల్‌తో నడిచే వ్యవసాయ యంత్రాలు, మోటార్ల వినియోగ ఖర్చులు పెరగడంతో రైతులు అధిక భారం మోయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరలు పెరిగి రైతులు ఇబ్బందులు పడుతుండగా, డీజిల్ ధరల పెరుగుదల మరింత భారంగా మారిందన్నారు. వంట గ్యాస్ ధరలు కూడా సామాన్య ప్రజలకు అందనంత ఎత్తుకు చేరాయని ఆయన అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకం పేరుతో గ్యాస్ కనెక్షన్లు ఇచ్చి ప్రచారం చేసుకుందని, ప్రస్తుతం సిలిండర్ ధరలు పెరగడంతో పేద కుటుంబాలు మళ్లీ కట్టెల పొయ్యిల వైపు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. మహిళలపై ఈ ధరల పెరుగుదల తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. దేశంలో ముడి చమురు ధరలు అంతర్జాతీయ మార్కెట్లో తగ్గుతున్నప్పటికీ ఆ ప్రయోజనం ప్రజలకు అందడం లేదని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇంధనంపై విధిస్తున్న అధిక పన్నులను తగ్గించి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో మరింత ఉధృతంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ధర్నాలో పలువురు సీపీఎం నాయకులు మాట్లాడుతూ పెరుగుతున్న ధరల కారణంగా కార్మికులు, ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, ఆటో డ్రైవర్లు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోవడంతో కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి ధరల నియంత్రణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, పాయం సీతారామయ్య, మడకం నాగమణి, మండల కార్యదర్శి బాబు బొర్రయ్య,ఎంపీటీసీ జయసుధ,ఆవుల మురళి కర్నాటి శ్రీనివాసరావు, తాళ్లూరి శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, నారాయణరావు, శ్రీనివాసరావు, వెంకటరామారావు, పొద్దయ్య రమేష్, మడెం బాబురావు తదితరులు పాల్గొన్నారు

# నిత్యవసర ధరలు, ఇంధన ధరలు తగ్గించాలి: సీపీఐ డిమాండ్





**బేతంచెర్ల: జూన్ 9,(ప్రజా జ్యోతి)** పెరిగిన నిత్యవసర సరుకుల ధరలతో పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ డిమాండ్ చేశారు. మంగళవారం బేతంచెర్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించి ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశాయని విమర్శించారు. తరచూ పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల ప్రభావంతో రవాణా ఖర్చులు పెరిగి, నిత్యవసర వస్తువుల ధరలు కూడా అధికమవుతున్నాయని అన్నారు.ఎ దీంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాల జీవనం దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలను నియంత్రించి ప్రజలకు ఉపశమనం కల్పించే చర్యలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలను సమీకరించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలోమండల సహాయ కార్యదర్శి తాలుక తిరుమలెష్ ఏఐటియుసి మండల నాయకురాలు మహాలక్ష్మి ,వెంకటలక్ష్మి, రమాదేవి ,పుష్పావతి,ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్,సీపీఐ నాయకులు ధనుంజయ,మధు, శివ,ఎల్లాకృష్ణ, గౌరి ఉదయ్,శ్రీను, కోట్ల రాముడు, రాజేష్, శంకర్. తదితరులు పాల్గొన్నారు.

# తాడిపూడి గ్రామ కార్యదర్శి నవీనకు ఉత్తమ అవార్డు









**తాళ్లపూడి, జూన్ 9,ప్రజాజ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ద్వారా శానిటేషన్ అండ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పంచాయతీ కార్యదర్శులకు జిల్లాల వారీగాఅవార్డులు ప్రధానంచేయడం జరుగుతుంది.దీనిలో భాగంగా తూర్పుగోదావరి జిల్లాలోని 5 గ్రామ పంచాయతీలను ఉత్తమ పంచాయతీలుగా అధికారులు ఎంపిక చేశారు. ఎంపిక చేసిన పంచాయతీలో తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామం ఉండటం గమనార్హం ఈ ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు తాడిపూడి గ్రామ పంచాయతీ కార్యదర్శి తానేటి నవీన మంగళవారం పి.ఆర్ ఆర్డి అడిషనల్ కమిషనర్ సుధాకర్ బాబు చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా అవార్డు అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా కార్యదర్శి నవీన మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత పారిశుద్ధ్యంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తానన్నారు. అవార్డు అందుకున్న నవీన ను ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తోటి పంచాయతీ కార్యదర్శులు మరియు తాడిపూడి గ్రామ నాయకులు ప్రజలు అభినందించారు

# బేతంచెర్లలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ ముమ్మరం





వ్యర్థాల వర్గీకరణపై గౌరీపేటలో అవగాహన సదస్సు

**బేతంచెర్ల, జూన్ 9 (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలో పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర, జిల్లా అధికారుల ఆదేశాలు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి సూచనల మేరకు కమిషనర్ డి. హరి ప్రసాద్ ఆధ్వర్యంలో గౌరీపేట కాలనీలో వ్యర్థాల వర్గీకరణ, పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా తప్పనిసరిగా వేరు చేయాలని సూచించారు. తడి చెత్తను ఇంటి వద్దే కంపోస్టింగ్ వంటి శాస్త్రీయ పద్ధతుల ద్వారా ప్రాసెస్ చేసుకోవాలని, వేరు చేసిన పొడి చెత్తను మాత్రమే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. పర్యావర ణానికి హాని కలిగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని ఆయన కోరారు. పట్టణంలోని హాస్టళ్లు, ఫంక్షన్ హాళ్లు, కళ్యాణ మండపాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, అపార్ట్‌మెంట్ల నిర్వాహకులు తడి చెత్తను స్వయంగా నిర్వహించి, ప్లాస్టిక్ రహిత పొడి వ్యర్థాలను మాత్రమే పురపాలక సిబ్బందికి అందించాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్న కమిషనర్, బేతంచెర్లను ఆదర్శ పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం గౌరీపేట కాలనీలో పారిశుద్ధ్య కార్మికుల సేవలను అభినందిస్తూ కాలనీవాసులు వారికి సన్మానం నిర్వహించారు. కమిషనర్ హరి ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలియజేసి పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ మేస్త్రీలు, పారిశుద్ధ్య కార్మికులు, మెప్మా ఆర్పీలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి డీలర్ ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా యూరియా పంపిణీ చేయాలి... మండల వ్యవసాయ అధికారి శేషాద్రి




**కౌతాళం జూన్ 9 ప్రజా జ్యోతి** కౌతాళం మండలం లోని రైతులకు రాబోయే ఖరీఫ్ సీజన్ నందు ఎరువుల పంపిణీ విధానంలో ఏపిఏఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువుల డీలర్లు రైతులకు పంపిణీ చేయు విధానం రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిదో తేదీ నుంచి మొదలు పెట్టడం జరిగింది, ఈ విధానంలో ప్రతి రైతుకు ఎన్ని ఎకరాలు పొలం ఉన్నదో దాని బట్టి పంటకు ఇచ్చిన రికమండేషన్ ప్రకారము పత్తి, మిరప,వరి మరియు ఇతర పంటలకు పంటలకు రేఖమెండేషన్స్ ప్రకారము యాప్ నందు మొదటి విడత,రెండో విడత, మూడో విడత ప్రకారము యాప్ నందు పొందుపరిచిన విధంగా.రైతులకు కావాల్సిన ఎరువులు వారి ఆధార్ కార్డు తీసుకుని ఎరువుల డీలర్లకు చూపించి యాప్ నందు సూచించిన మోతాదులో యూరియా మరియు డిఏపి విడతలవారీగా రైతులు తీసుకొన వలసిందిగా తెలియజేయడమైనదిప్రతి వీడతకు 20 రోజుల వ్యవధిలో పంపిణీ చేయడం జరుగుతుంది,కావున మన మండలంలోని ఎరువుల డీలర్ దగ్గర యూరియా ఉన్నచో అక్కడ మండలంలోని రైతులు ఎవరైనా గాని వెళ్లి మీ యొక్క ఆధార్ను సమర్పించి ఎరువులు పొందగలరని రైతాంగానికి తెలియజేయడమైనది మంగళవారం రోజున హాల్వి గ్రామం నందు వీరభద్రేశ్వర ఫర్టిలైజర్ లో విరుపాక్షి రెడ్డి చూడి రైతుకు మొదటి విడతలోని మూడు బస్తాల యూరియాని పంపిణీ చేయడం జరిగిందినీ మండల వ్యవసాయ అధికారి శేషాద్రి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## యువత మంచిమార్గాన్ని నిర్దేశించుకోని ముందుకు సాగాలి!.



**విజ్ఞప్తి!!!..**

**వై.ఎస్.ఆర్,కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ ఆసు లక్ష్మణ్ రావు!..**

**వి.ఆర్.పురం,జూన్9(ప్రజాజ్యోతి ప్రతినిధి)** యువత పెడదారి పట్టకుండా,చెడుమార్గాలను విడిచి మంచి ఆలోచనలతో మంచి మార్గంవైపు ప్రయాణం చేయాలని, వై.ఎస్.ఆర్,కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ ఆసు లక్ష్మణ్ రావు,కోరారు.మంగళవారంసోములగూడెం,గ్రామయువతకి,వాలీబాల్ కిట్లు అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆటల వలనకలిగే ప్రయోజనాలను వివరించారు.ఆటలుఆడటం వలన మానసికస్థితి మెరుగుపడుతుందని,ఉత్సహం కలుగుతుందని, వివరించారు. ఒత్తిల్లనుండి కొంతఉపశమనం,శరీరకఆనందం కలుగుతుందని, సూచించారు. జీవితంలో గెలవాలఅంటే పట్టుదలముఖ్యంమని ఆయన యువతకి చెప్పారు. అలానే యువత పెడదారినపడకుండా చెడుమార్గాలను విడిచిపెట్టి మంచిమార్గం వైపుప్రయాణం చేయాలని, విజ్ఞప్తి చేశారు. తల్లితండ్రులు చెప్పేవిషయాలు గుర్తుచేసుకుంటూ, వారిని గౌరవిస్తూ, ఇంట్లోఅందుబాటులో ఉంటూ,మీకునచ్చిన వృత్తిలోరానిస్తూ,సమాజంలో మంచిపేరు ప్రఖ్యతలు తెచ్చుకోవాలని ఆయన వారిని కోరారు.ఈకార్యక్రములో గ్రామ యువకులు ఆసురాంబాబు, నారకొండ రాజకుమార్,ఆసు రాకేష్,మడివి శ్రీకాంత్,నారకొండ గణేష్,సోడే తమ్మయ్య, గోల్కొండ సాగర్, సరియం పవన్,ఆసు రాజు,సోడే దూలయ్య,తదితరులు పాల్గొన్నా రు.

# ఉద్యమాలకు సన్నద్ధం కావాలి

## ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం
## ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలి
## యుటియఫ్

**జూన్ 09 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు ప్రతినిధి)** రాబోయే విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేయడంతో పాటు ఉపాధ్యాయ, ఉద్యోగ హక్కుల కోసం ఉద్యమాలకు సన్నద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పిలుపునిచ్చింది. మంగళవారం రోజు ఎమ్మిగనూరు మండల పరిధిలోని బనవాసి గురుకుల బాలికల విద్యాలయం నందు జరుగుతున్నటువంటి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండల ప్రధాన కార్యదర్శి గురుస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మినూరు మండల అధ్యక్షుడు ఆరెకంటి భాస్కర్ మరియు యుటిఎఫ్ పూర్వపు రాష్ట్ర సహాధ్యక్షురాలు నాగమణి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనునది పవిత్రమైనదని అంకితభావంతో పనిచేయాలని, ప్రభుత్వ బడిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడి పట్ల ఉన్నదని అలాగే ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి రావాల్సినటువంటి ఆర్థిక బకాయిలు మరియు పిఆర్సి సాధించడం కోసం ఉపాధ్యాయులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అలాగే ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకమైన టెట్ పరీక్ష నిర్వహించాలని, ఉపాధ్యాయులను బోధ నేతర పనుల నుండి తప్పించి ఉపాధ్యాయుల సేవలను




ప్రశాంత వాతావరణంలో వినియోగించుకొని ప్రభుత్వ రంగాన్ని కాపాడేందుకు కృషి చేయాలని, లేని పక్షంలో ప్రభుత్వంపై ఉపాధ్యాయులు ఉద్యమానికి సిద్ధమయ్యే సమయం ఆసన్నమైందని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లారి నాగరాజు జిల్లా కార్యదర్శిలు బాబు కవులన్న నందవరం మండల అధ్యక్షులు వెంకటరాముడు నందవరం మండల ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎమ్మిగనూరు మండల కార్యదర్శులు ఎరుకల కృష్ణ,రాజన్న, విక్టోరియా,హారతి మహేశ్వరి, కృష్ణారావు గోవిందరావు నరసప్ప, భార్గవరావు, అరుంధతి యుటిఎఫ్ సీనియర్ ఉపాధ్యాయులు అబ్దుల్ రెహమాన్, లక్ష్మన్న భాగ్యరాజ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,జూన్ 9 :** కుకునూరు మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కుకునూరు,వేలేరుపాడు మండలాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఈ శిక్షణలో పాల్గొని బోధనకు సంబంధించిన పలు నైపుణ్యాలను అభ్యసించారు.ముగింపు కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ధనలక్ష్మి,గిరి భగవాన్ దాస్ పాల్గొని ఉపాధ్యాయులను అభినందించారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో సమర్థంగా అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని సూచించారు.విద్యార్థులు చదవడం, రాయడం,గణిత సామర్థ్యాల పెంపునకు ఎఫ్ఎల్ఎన్ విధానాలు ఉపయోగ పడతాయని పేర్కొన్నారు.శిక్షణకు రిసోర్స్ పర్సన్స్‌గా దుర్గాప్రసాద్,లీలా ప్రసన్న కుమార్,రాజ్‌కుమార్ సేవలందించారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో వారి కృషిని కొనియాడుతూ మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయా యూనియన్ నాయకులు చేకూరు రఘు కుమార్,కారం దారయ్య, కాపుల శ్యాం ప్రసాద్ బాబు,బిందు మాధురి,దుర్గాప్రసాద్ తదితరులు సాలువాలతో సన్మానించి అభినందించారు. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.

## డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు తగ్గించాలి

పాలకొల్లు /పోడూరు. ప్రజాజ్యోతి. రిపోర్టర్ కొట్టి రామం.




**జూన్ 9. పెట్రోల్ డీజిల్** గ్యాస్ ధరలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ డిమాండ్ చేశారు. పోడూరు మండలం కవిటం సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అవుతున్నాయని అన్నారు. కార్పొరేట్ లు లాభాలు కోసం ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి తప్ప ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణ గోదావరి బేసిన్ లో ఉత్పత్తి అవుతున్న గ్యాస్, పెట్రోలియం లో 50 శాతం వాటా మన రాష్ట్రానికి కేటాయిస్తే ఇప్పుడున్న ధరలు కంటే సగం ధరలకే గ్యాస్ పేదలకు అందించ వచ్చున్నారు. ఈ ధరలు పెరగడం వల్ల ప్రతి వస్తువు ధర పెరుగుతుందన్నారు. ప్రజలు కార్మికులు ఆదాయాలు పెరగటం లేదని వాపోయారు. తక్షణమే ధరలు నియంత్రణ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ కె వెంకటేశ్వర్లు,పిల్లి ప్రసాద్,ఎం గణపతి, గ్యాస్ వర్కర్స్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదాయానికి గండి కొడితే సహించేది లేదు

**హొళగుంద, జూన్ 9,ప్రజా జ్యోతి న్యూస్:-** ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా లే అవుట్లు, శుభకార్యాల కళ్యాణమంటప నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వానికి కట్టాల్సిన రుసుము చెల్లించకపోతే సహించేది లేదని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని కళ్యాణ మండపాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుడా అనుమతులు లేకుండా నిర్మించిన కళ్యాణ మంటపాలు,రైస్ మిల్ నిర్మాణాలు ప్రభుత్వ అనుమతి పొంది ప్రభుత్వానికి కట్టాల్సిన రుసుము తప్పనిసరిగా చెల్లించాలని తెలియజేశారు.గ్రామపంచాయతీ పరిధిలో కనీసం 7 సెంట్ల లోబడిన వాటికే గ్రామపంచాయతీ అనుమతి ఉంటుందని తెలియజేశారు.7 సెంట్ల పైబడి నిర్మాణం చేపట్టిన ప్రతి భవనము కుడా పరిధిలో వస్తుందని తెలియజేశారు.అందులో భాగంగానే 2016 సంవత్సరం నుండి ప్రభుత్వము ఈ చట్టాన్ని అమలులోకి తీసుకురావడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడితే సహించేది లేదని తెలియజేశారు. సంబంధిత యజమానులు తప్పనిసరిగా ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుమును చెల్లించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుకు ఘన స్వాగతం

**హోళగుంద, జూన్ 09, ప్రజా జ్యోతి న్యూస్ -** హోళగుంద మండల కేంద్రంలో కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుకు స్థానిక పెట్రోల్ బంక్ ఆవరణలో ప్రముఖ పారిశ్రామికవేత్త, ఐవోసీఎల్ డీలర్ మరియు టీడీపీ తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి గారి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లును చిన్నహ్యాట శేషగిరి శాలువాతో ఘనంగా సత్కరించి, పూలమాలలతో ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, తెలుగు యువత నాయకులు, మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా కౌతాళంలో బాలయ్య పుట్టినరోజు వేడుకలు





కృష్ణావధూత ఆశ్రమంలో మహా రక్తదాన శిబిరం

**కౌతాళం జూన్ 09 ప్రజా జ్యోతి** మండల కేంద్రమైన కౌతాళంలో మంగళవారం రోజున నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. అలాగే బ్లడ్ డొనేషన్ క్యాంపు కూడా నిర్వహించారు.కేర్ బ్లడ్ డొనేషన్ సమస్త వారు ఆధ్వర్యంలో దాదాపు 41 మంది రక్తాన్ని ఇవ్వడం జరిగిందని నందమూరి బాలకృష్ణ అధ్యక్షులు రహిమాన్ తెలిపారు.వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం ఎంతో మిన్న అని రక్త దానం చేసి ప్రాణదాతలు అవ్వాలని జిల్లా మాజీ అధ్యక్షులు తిక్కరెడ్డి తనయుడు దివాకర్ రెడ్డి, ఉరుకుంద ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెన్న బసప్ప,కొట్రెష్ గౌడ్, రహిమాన్,దొడ్డన్న గౌడ్ పేర్కొన్నారు. ఈ సేవా యజ్ఞానికి బాలయ్య ఫ్యాన్స్ రహిమాన్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా మండల నాయకులు హాజరయ్యారు.జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. బాలకృష్ణ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాలకృష్ణ సినిమాలోనే కాదు నిజ జీవితంలో కూడా సేవా కార్యక్రమాలను స్ఫూర్తి అని ఆయన పుట్టిన రోజున ఇలాంటి మంచి కార్యక్రమం చేయడం అభినందనీయం అని తెర మీద అఖండుడై దుష్టశిక్షణ చేస్తారు బయట బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా పేదవాడికి ప్రాణభిక్ష పెడతారు. సినిమాల్లో డైలాగ్ కొడితే థియేటర్ దద్దరిల్లుతుంది నిజ జీవితంలో సేవ చేస్తే పేదోడి కంట్లో ఆనందబాష్పం రాలుతుంది ఆయన ఎప్పుడూ చెప్పే మాట ఒకటే సేవ చేయండి మనిషిగా బతకండి అని రక్తం ఒక ప్రాణం వందల కుటుంబాల్లో దీపం వెలిగించినట్ట అని సింహం లాంటి బాలయ్య బాబుకి ఆ వెంకటేశ్వర స్వామి ఆయురారోగ్యాలు ఇవ్వాలని మరో 100 ఏళ్లు తెలుగు జాతిని ఇలాగే గర్జించి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొట్రాష్ గౌడ్, సుబ్రహ్మణ్యం రాజు, దొడ్డన గౌడ్, కురుగోడప్ప, విజయరామ రెడ్డి, శివప్ప గౌడ్,సిద్దు, చిరంజీవి,సోమన్న మరియు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ పోలీసు నినాదంతో, సామాన్య ప్రజల ముంగిట ఎస్ఐ లోకేష్ కుమార్





**కంబదూరు జూన్ 9:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల ప్రజలతో మమేకమై,ఫ్రెండ్లీ పోలీసు నినాదంతో, సామాన్య ప్రజల, మహిళల ముంగిట నిలబడి చైతన్యం నింపడంలో స్థానిక ఎస్ఐ లోకేష్ కుమార్ ముందు వరుసలో ఉన్నాడని చెప్పుకోవడానికి నిదర్శనం ఇంతకంటే ఏమి కావాలి.సామాన్య ప్రజలు,మహిళలు ఎక్కడ గుంపుగా కనిపిస్తే,అక్కడ నిలబడి చట్టాలపై అవగాహన కల్పించి, చైతన్యవంతులుగా మార్చి,తమకు జరిగిన అన్యాయంపై స్వయానా స్నేహపూర్వకంగా చెప్పుకోగలిగేంత స్వేచ్ఛను సామాన్య ప్రజల్లో కల్పించారు కంబదూరు ఎస్ఐ.రాష్ట్ర, జిల్లా,నియోజక వర్గస్థాయి పోలీసు అధికారుల ఆదేశాలను పాటిస్తూ,శాంతి భద్రతలను కాపాడుతూ,సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందనే భరోసా కల్పిస్తూ,రోజు రోజుకు ప్రజాదరణ చూరగొం దుతున్నారు.క్రైమ్ శాతం తగ్గించి,అరాచక శక్తుల ఆటల నిర్మూలనకు కృషి చేస్తూ,ప్రజా మన్ననలను పొందుతున్నారు. మండల వ్యాప్తంగా చట్ట విరుద్ధ కార్యకలాపాలు కొనసాగు తున్నాయన్న సమాచారం మేరకు,క్షణంలోనే అక్కడికి చేరి, చట్టపరమైన చర్య లు తీసుకుని,వారి భరతం పడుతున్నారని మండల ప్రజలు హర్షిస్తున్నారు.

# గర్భిణీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం: డీఎంహెచ్ఓ డాక్టర్ నాగరాజు

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ .** చింతకొమ్మదిన్నె గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అత్యుత్తమ నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించి, మాతృ-శిశు మరణాల రేటును పూర్తిగా తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వైఎస్ఆర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ నాగరాజు తెలిపారు. మంగళవారం ఆయన సి.కె. దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను ఆకస్మికంగా సందర్శించి, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్" (పీఎంఎస్ఎంఏ) కార్యక్రమాన్ని పరిశీలించారు. గర్భిణీలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసి, కార్యక్రమ నిర్వహణ తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా పీఎంఎస్ఎంఏ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా నియమితులైన గైనకాలజిస్ట్ డాక్టర్ శిరీషతో చర్చించి, గర్భిణీ తల్లుల ఆరోగ్య పరీక్షలు, హై-రిస్క్ కేసుల గుర్తింపు, చికిత్సా విధానాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంత గర్భిణీలకు నిపుణుల ద్వారా ప్రతి నెల నాణ్యమైన వైద్య పరీక్షలు, స్కానింగ్ సేవలు అందుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. గర్భధారణ సమయంలో అధిక రక్తపోటు, మధుమేహం, రక్తహీనత వంటి ప్రమాదకర పరిస్థితులను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం పీహెచ్‌సీ పరిధిలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రాఘవేంద్ర, డాక్టర్ సునీతలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.



ఓపీ విభాగం, ప్రసవ గది, ప్రయోగశాల, మందుల నిల్వ రిజిస్టర్లను పరిశీలించి, సేవల నాణ్యతను అంచనా వేశారు. వ్యాక్సినేషన్ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో వంద శాతం పూర్తి కావాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అధికారులను ఆదేశించారు. పీహెచ్‌సీలో రికార్డుల నిర్వహణ, పరిశుభ్రత, రోగులకు అందుతున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన డీఎంహెచ్ఓ, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న వైద్యులు, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ శిరీష, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రాఘవేంద్ర, డాక్టర్ సునీత, పర్యవేక్షక సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, సీహెచ్ఓలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాలికి ఆపరేషన్ చేయించుకున్న శ్రీనివాస్‌కు ముదునూరి పరామర్శ

**--ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ నుండి రూ.5 వేలు ఆర్థిక సహాయం**

**కాకినాడ జిల్లా జూన్ 9 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం పెద్దశంకర్లపూడి గ్రామానికి చెందిన సూరాబత్తుల శ్రీనివాస్ ఇటీవల కాకినాడలోని లక్ష్మీ హాస్పిటల్‌లో కాలికి శస్త్రచికిత్స చేయించుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకుడు,నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు మంగళవారం ఆయనను పరామర్శించారు.శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మురళీకృష్ణంరాజు,ధైర్యం చెబుతూ కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా వైద్య ఖర్చులకు తోడ్పాటుగా రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీ హాస్పిటల్ మేనేజింగ్



డైరెక్టర్ రాంబాబు,ఒమ్మంగి వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గంటా గంగబాబు,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామంలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

గజ్జహల్లి గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు........





**హోళగుంద, జూన్ 09, ప్రజా జ్యోతి న్యూస్:-** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయమని ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముల్లా నబిరసూల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో గజ్జహల్లి గ్రామంలోని పలు వీధుల్లో నూతనంగా వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. వీధి దీపాల ఏర్పాటుతో చీకటి సమస్య తొలిగిపోయిందని, రానున్న రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలియజేశారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు.వీధి దీపాల ఏర్పాటుపై గజ్జహల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ,నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్జహల్లి గ్రామ టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ వాసులు నీటి సమస్యతో అవస్థలు

**పట్టించుకోని అధికారులు**

**సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్**



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జూన్ 9** మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో గత వారం రోజులుగా మోటార్ చెడిపోయి నీరు లేక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే అనేక సార్లు కాలనీ ప్రజలు సమస్యను అధికారుల దృష్టికి తీసుకుపోగా ఎలాంటి స్పందన లేదు. మోటర్ చెడిపోయిన ప్రతి సారి నెలల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి కాలనీలో ఉంది. ఇప్పటికైనా అధికారులు సకాలంలో స్పందించి అంబేద్కర్ నగర్ లో నీటి కష్టాలు తీర్చాలని లేనిపక్షంలో ప్రజలందరిని కలుపుకొని ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ అధికారులను హెచ్చరించారు.

# కూటమి పాలనకు నిరసనగా వైసిపి రౌండ్ టేబుల్ సమావేశం



**తాళ్లపూడి, జూన్ 9,ప్రజాజ్యోతి న్యూస్** చంద్రబాబు బూటకపు పాలనకు నిరసనగా వైసిపి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని కొవ్వూరు నియోజకవర్గం సమన్వయకర్త తలారి వెంకటరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మాట ఇవ్వడం తప్ప ఏ ఒక్క హామీ నెరవేర్చదని అబద్ధపు వాగ్దానాలు మోసాలకు ఆయనకు ఆయనే సాటి అని కొవ్వూరు వైకాపా సమన్వయకర్త తలారి వెంకట్రావు అన్నారు. రైతులను, విద్యార్థులను మోసపూరిత హామీలతో మోసం చేస్తూనే మహానాడు కార్యక్రమంలో గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండల వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత అవగాహన కార్యక్రమాని నిర్వహించిన సి ఐ

**పి.హనుమంత్ నాయక్**



**కోవెలకుంట్ల:జూన్=09 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల మండలంలోని బిజనవేముల గ్రామంలో మంగ్లవారం మహిళల భద్రత గురించి అవగాహన కార్యక్రమాన్ని గౌరవ కోయిలకుంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ పి హనుమంత్ నాయక్ సార్ ఆధ్వర్యంలో కోయిలకుంట్ల ఎస్ఐ పి మల్లికార్జునారెడ్డి మరియు వారి సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో భాగంగా బిజి నవేముల గ్రామంలో మహిళలకు ప్రస్తు తం జరుగుతున్న సైబర్ నేరాలపైన మరియు ఫోక్సో చట్టం పైన మరియు మైనర్ పిల్లల విష యంలో ట్రాఫిక్ రూల్స్ గురించి మరియు.బాల్యవివాహాల గురించి అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు అలాగే ప్రతి ఒక్క తపని సరిగ ఎల్ మెంట్ దరించాలన్నారు డ్రైయింగ్ చేస్తు సెల్ పోన్లు మాట్లాడరాదన్నారు ఏ చిన్న గోడవలు వచ్చిన పోలీసులను ఆశ్రయించి పరిస్కారం చేసుకోవలన్నారు అలాగే ఎవరికైన ఏమైనా సమస్యలు ఉంటే శక్తి యాప్ ను వినియోగించుకోవాలంన్నారు వెంటనే డయల్ 112 ని వాటి గురించి తెలియజేశారు ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు

# కార్మికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో మృతిచెందిన కార్మికులకు కోటి పరిహారం చెల్లించాలి
## గాయపడిన కార్మికులకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలి
## మద్యం గోడౌన్ లో పనిచేస్తున్న హమాలీల సమస్యలు పరిష్కరించాలి
## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

**మదనపల్లె జూన్ 09 ప్రజా జ్యోతి** విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు మృతి చెందడం అత్యంత విషాదకరమని, ఈ ఘటన దేశవ్యాప్తంగా కార్మిక భద్రతపై తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ పేర్కొన్నారు.మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ప్రతి కుటుంబానికి రూ.1 కోటి పరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. గాయపడిన కార్మికులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించి, పూర్తి ఆరోగ్యం సాధించే వరకు అన్ని వైద్య ఖర్చులను యాజమాన్యం భరించాలని కోరారు.ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో కార్మిక భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయకపోవడం వల్ల ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా మద్యం గోడౌన్లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు కూడా అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వానికి భారీ ఆదాయం సమకూరుస్తున్న ఈ కార్మికులకు కనీస భద్రతా సౌకర్యాలు కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను బలహీన పరచడం, కాంట్రాక్టు విధానాలను పెంచడం, శాశ్వత ఉద్యోగాలను తగ్గించడం వల్ల కార్మిక భద్రత తీవ్రంగా దెబ్బతింటోందన్నారు. కార్మికుల ప్రాణాలను కాపాడే దిశగా అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని, కార్మిక సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.మదనపల్లి మద్యం గోడౌన్ లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు గౌడౌన్ లో మరుగుదొడ్లు సౌకర్యం కల్పించాలని శాశ్వత ప్రభుత్వ గోడౌన్ నిర్మించాలని కోరారు.పని భద్రత కల్పించాలి, ప్రమాద బీమా సౌకర్యం అమలు చేయాలి, ఉద్యోగ భద్రత హామీ ఇవ్వాలి, కార్మిక చట్టాల ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పని సమయంలో ప్రమాదాలు జరిగితే తగిన నష్టపరిహారం చెల్లించే విధానం తీసుకురావాలని కోరారు.దేశ సంపదను సృష్టిస్తున్న కార్మికుల ప్రాణాలు, హక్కులు, భద్రత కాపాడటం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముభారక్,హమాలీలు నరేష్, సుధాకర్, హేమంత్,కుబేరన్, విజయ్ కుమార్, మనోహర్, శివకుమార్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు




# తునిలో రెండేళ్ల చిన్నారి అదృశ్యం

**ఆచూకీ తెలిపితే రూ. లక్ష బహుమతి ప్రకటించిన పోలీసులు!**



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి) తుని మండలం** దొండవాక పంచాయతీ పరిధిలోని సి.హెచ్. అగ్రహారం గ్రామంలో రెండేళ్ల వయసున్న సుంకర జ్ఞానేశ్వరి అనే చిన్నారి అదృశ్యం కావడం స్థానికంగా కలకలం రేపుతోంది .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుంకర గణేష్ కుమార్తె అయిన జ్ఞానేశ్వరి, ఈ నెల 6వ తేదీ (06-06-2026) ఉదయం 11:00 గంటల సమయంలో ఇంటి సమీపంలో ఆడుకుంటూ ఒక్కసారిగా కనిపించకుండా పోయింది. బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుని రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం.132/2026 కింద "బాలిక అదృశ్యం" కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**ముమ్మరంగా గాలింపు చర్యలు:**

పాప తప్పిపోయి రెండు రోజులు గడుస్తున్నా ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులు, అటవీ శాఖ సిబ్బంది సంయుక్తంగా రంగంలోకి దిగారు. డ్రోన్ కెమెరాల సహాయంతో సమీపంలోని అటవీ ప్రాంతాలు, కొండలు, పామాయిల్ తోటలను జల్లెడ పడుతున్నారు.

**బాలిక అటవీ ప్రాంతంలోకి వెళ్ళిందా లేక ఎవరైనా అపహరించారా**

అనే కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు.రూ. 1,00,000/- నగదు బహుమతి:చిన్నారి ఆచూకీ కనిపెట్టిన వారికి లేదా సరైన సమాచారం అందించిన వారికి రూ.1,00,000/- నగదు బహుమతి అందజేస్తామని పోలీస్ శాఖ ప్రకటించింది. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

**సంప్రదించాల్సిన నంబర్లు:**

పాపకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే క్రింది నంబర్లకు ఫోన్ చేసి తెలపాల్సిందిగా తుని రూరల్ పోలీసులు కోరారు:తుని రూరల్ (ఎస్ఐ) 9440796573తుని రూరల్ సర్కిల్(సీఐ) 9440796531పెద్దాపురం (ఎస్డీపీఓ) 9440796508.

# సదరం సర్టిఫికెట్లు నిజమైన దివ్యాంగులకే ఇవ్వాలి

**దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షుడు వంగిమళ్ల రంగారెడ్డి.**

**రాయచోటి జూన్ 09 ప్రజా జ్యోతి** నెల్లూరుజిల్లా కావలి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సదరం సర్టిఫికెట్ల జారీప్రక్రియను మంగళవారం దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షుడు వంగిమళ్ల రంగారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సదరం సర్టిఫికెట్లు జారీచేస్తున్న వైద్యులను కలిసి తనను దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షుడుగా వారితో పరిచయం చేసుకొని పలుఅంశాలపై వారితో చర్చించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ, గతంలో బోగస్ సదరం సర్టిఫికెట్లు జారీ చేయడంవల్ల నిజమైన దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రభుత్వం బోగస్ సర్టిఫికెట్లను గుర్తించి రద్దుచేయాలని చేపట్టిన సర్వేల్లో కొంతమంది వైద్యులు నిజమైన దివ్యాంగుల సర్టిఫికెట్లను రద్దుచేసి బోగస్ సర్టిఫికెట్లను కొనసాగించారని ఆరోపించారు. ఈ అన్యాయపు చర్యలకు వ్యతిరేకంగా దివ్యాంగుల సంఘాలు, ప్రజాసంఘాలు పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహించి నిజమైన దివ్యాంగులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని నిలదీశాయని తెలిపారు. దీనితో ప్రభుత్వం పునఃసర్వే ప్రక్రియను నిలిపివేసిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సదరం శిబిరాల్లోనైనా అర్హులైన నిజమైన దివ్యాంగులకు సర్టిఫికెట్లు మంజూరుచేసి వారికి న్యాయం చేయాలని. ఆయన వైద్యులను కోరారు. లేనిపక్షంలో బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతామని ఆయన సంబంధిత అధికారులను హెచ్చరించారు. గతంలో ఒకవ్యక్తిని ముగ్గురు వైద్యులు గంటల తరబడి పరిశీలించి దివ్యాంగుడిగా గుర్తించి సర్టిఫికెట్ జారీ చేశారని, అయితే పునఃసర్వే సమయంలో కొద్ది నిమిషాల్లోనే పలువురి సర్టిఫికెట్లను తిరస్కరించడం ఎలా సమంజసమవుతుందో సమాధానం చెప్పాలని రంగారెడ్డి డాక్టర్లను ప్రశ్నించారు.దివ్యాంగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి,





అర్హులైన ప్రతి ఒక్కరికి సదరం సర్టిఫికెట్లు మంజూరుచేసి వారి కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులపట్ల వివక్ష చూపే కఠిన హృదయులపట్ల రంగారెడ్డి తన ఆవేదనను వ్యక్తం చేశారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలి




**చింతూరు జూన్ 09 ప్రజాజ్యోతి** కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణ చేపడతానని ప్రజలను మోసం చేసి ఈనాడు భారాల మీద భారాలు వేస్తుందని పెరిగిన పెట్రోల్, డీజిల్,గ్యాస్,ధరల తక్షణమే తగ్గించాలని కోరుతూ చింతూరులో సిపిఎం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 12 ఏళ్ల కాలంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ధరల నియంత్రణ చేపడతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఈనాడు ప్రజలపై భారాల మోపుతున్నారని అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం టాక్స్ ల రూపంలో ప్రజలపై భారాలు మోపి ప్రజలను దోచుకుంటున్నాయని ఈ దోపిడీలు రాష్ట్రంలోని కూటమి పార్టీలైన తెలుగుదేశం జనసేన లు కూడా బిజెపి మద్దతు తెలియజేసి ప్రజలపై భారాలు మోపుతున్నాయని అన్నారు. ఈ పార్టీలకి రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పోడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, కూర భీమయ్య, పల్లపు పెద్ద రాములు, తేపల్లె లక్ష్మయ్య మడకమ్ లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# మొహారం వేడుకల్లో పచ్చని చెట్లు నరకకండి

**-- పర్యావరణవేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు పిలుపు**

**పుట్టపర్తి :ప్రజా జ్యోతి న్యూస్: జూన్09:** ప్రజా జ్యోతి న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి:ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా. మొహరం పీర్ల పండుగ వేడుకల సంబరాల్లో భాగంగా పచ్చని చెట్లను నరకడం సరికాదని, ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రముఖ పర్యావరణవేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు పేర్కొన్నారు ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా పండుగ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువత ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ నాయుడు మాట్లాడుతూ పండుగ సంప్రదాయాల పేరుతో ఎదిగిన చెట్లను కొమ్మలను నరికివేయడం వల్ల భగవంతుడి అనుగ్రహం లభించకపోగా తీవ్రమైన పాపం చుట్టుకుంటుందని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణకు ముఖ్య సూచనలు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించండి పండుగ ఆచారాల కోసం పచ్చని చెట్లను నరకడానికి బదులు ఎండిపోయిన కొమ్మలను లేదా ప్రత్యామ్నాయ పద్ధతులను ఉపయోగించుకోవాలి భవిష్యత్తు తరాలకు నష్టం ఒక చెట్టు పెరగడానికి ఎన్నో ఏళ్లు పడుతుంది. అలాంటిది క్షణికావేశంలో లేదా అజ్ఞానంతో చెట్లను నరికితే రాబోయే తరాలకు ఆక్సిజన్ కొరత, తీవ్రమైన ఎండలు, పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వంటి శాపాలు తప్పవు. చట్టపరమైన చర్యలు తప్పవు: అటవీ శాఖ నియమ నిబంధనల ప్రకారం పచ్చని చెట్లను నరకడం చట్టరీత్యా నేరం హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఎవరైనా చెట్లను నరికితే వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయిస్తామని ఆయన స్పష్టం చేశారు. కమిటీల బాధ్యత ప్రతి గ్రామంలోని మొహరం ఉత్సవ కమిటీలు ముందస్తుగానే గ్రామస్థులకు ఈ విషయమై అవగాహన కల్పించాలి పచ్చని ప్రకృతి మధ్య పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి "ప్రకృతిని పూజించడమే నిజమైన భక్తి పచ్చని చెట్లను నరికి భగవంతుడికి ఆగ్రహం తెప్పించవద్దు పర్యావరణ ప్రేమికులు స్వచ్ఛంద సంస్థలు మరియు చైతన్యవంతమైన పౌరులందరూ గ్రామాల్లో తిరిగి ఈ విషయమై ప్రజలను అప్రమత్తం చేయాలి. రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు పిలుపునిచ్చారు. కావున ఈ మొహరం పండుగను పర్యావరణ హితంగా జరుపుకుని ప్రకృతిని కాపాడుకోవాలని వారు ఉమ్మడి జిల్లాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు



# నాయకత్వ లక్షణాలు, సంభాషణ నైపుణ్యాలపై శిక్షణ.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 9.**యునైటెడ్ కాపు వనితా సర్వీస్ క్లబ్ (యుకేవీఎస్సీ), పాలకొల్లు వారి ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరం కార్యక్రమాలలో భాగంగా రెండు రోజుల పాటునాయకత్వ లక్షణాలు, సమర్థవంతమైన సంభాషణ నైపుణ్యాలు అంశాలపై శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. వీటితో పాటు సభ్యుల్లో జట్టు భావన,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా వివిధ కార్యాచరణలు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షురాలు డా. మౌని కావలి నేతృత్వంలో ఆర్కిడ్స్ గ్లోబల్ స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది మరియు యుకేవీఎస్సీ సభ్యులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డా. సంజయ్ పాల్గొని, పబ్లిక్ స్పీకింగ్ మరియు వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన విలువైన సూచనలు అందించారు. రీజినల్ చైర్మన్ మంగిన అరుణ కార్యక్రమ నిర్వహణను అభినందించారు. ఆర్కిడ్స్ గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ జనకిరామ్ గారు ఇటువంటి విలువలతో కూడిన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు యుకేవీఎస్సీ పాలకొల్లు అధ్యక్షురాలు డా. మౌని కావలి కి ధన్యవాదాలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సభ్యులందరికీ సేంద్రియ విత్తనాలు, అతిథులకు మొక్కలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి తోట గాయత్రి, సభ్యులు దేవరప కాంచన, లక్ష్మి, సృజన, అడబాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులు, ఉపాధ్యాయులు సభ్యులందరికీ అధ్యక్షురాలు డా. మౌని కావలి కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నమయ్య జిల్లా అభివృద్ధి

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కలెక్టర్‌తో మర్యాద పూర్వక కలయిక సుగవాసి ప్రసాద్ బాబు**

**మదనపల్లి జూన్ 09 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్ గారిని రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్ శ్రీ పఠాన్ ఖాదర్ ఖాన్ గారు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ రామకృష్ణ ఆచారి గారు మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలోని పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) కు సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లాలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా పరిపాలనా వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ గారిని కోరారు. అలాగే సర్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా అధికారులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల మెరుగుదల మరియు ప్రజా సమస్యల త్వరిత పరిష్కారమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ నాయకత్వం నిరంతరం కృషి చేస్తోంది. ప్రజల ఆశయాలకు అనుగుణంగా



అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలని, ప్రభుత్వ సేవలు ప్రజల గడప దాటాలని నాయకులు ఆకాంక్షించారు.

# తిరుమాలిలో ఉపాధి శ్రామికులకు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మజ్జిగ పంపిణీ

--సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

--వేసవి తీవ్రతలో 13 గ్రామాల్లో మజ్జిగ పంపిణీ



**కాకినాడ జిల్లా జూన్ 9 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో ఉపాధి హామీ శ్రామికులకు సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.మండుటెండల్లో శ్రమిస్తున్న ఉపాధి హామీ కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని,వేసవి తీవ్రతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న శ్రామికులకు ఉపశమనం కలిగించేందుకు మజ్జిగ పంపిణీ చేపట్టినట్లు చెప్పారు.ఇప్పటికే ఏలేశ్వరం మండలంలోని 13 గ్రామాల్లో ఉపాధి శ్రామికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు.శ్రామికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,వారి ఆరోగ్యం,భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వచ్చే ఏడాది కూడా సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పసల సూరిబాబు,సూతి బాబులు,కోరుకొండ నూకరాజు,పసల సూర్యనారాయణ,కోరుకొండ రామకృష్ణ, ఉపాధి హామీ సిబ్బంది,కూటమి నాయకులు పాల్గొన్నారు.వేసవి తీవ్రతలో కష్టపడుతున్న గ్రామీణ ఉపాధి శ్రామికులకు చల్లని మజ్జిగ అందించి ఉపశమనం కల్పించిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ సేవలను పలువురు అభినందించారు.

# రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ముదునూరి మురళికృష్ణంరాజు



**పశ్చిమగోదావరి జిల్లా జూన్ 9 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పాలకొల్లు నియోజకవర్గ ఇంచార్జ్ గుడాల హరి గోపాల్ (గోపి) ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన జరగబోయే కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన "బాబు వెన్నుపోటు దినం" కార్య క్రమంపై ఈరోజు రౌండ్ టేబుల్ సమా వేశం నిర్వహించారు.ఈ సమావేశా నికి ముఖ్య అతిథిగా నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళికృష్ణంరాజు హాజ రయ్యారు.కార్యక్రమం నిర్వహణ,ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన సందేశం,నియోజకవర్గ స్థాయి సమన్వయం వంటి అంశాలపై ఆయన కీలక సూచనలు చేశారు.పార్టీ కార్యకలాపాల్లో మరింత బలోపేతం కావాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టం చేశారు.అలాగే పాలకొల్లు నియోజకవర్గ పరిశీలకులు పేరిచర్ల నరసింహరాజు కూడా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు గుణ్ణం నాగబాబు,మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, ఆనంద ప్రకాష్, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, రాష్ట్ర,జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# యర్రవరం సచివాలయం-2లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిషోరి వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంపు

--సిడిపిఓ పద్మావతి సూచనలతో కార్యక్రమం నిర్వహణ



**కాకినాడ జిల్లా జూన్ 9 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలం యర్రవరం సచివాలయం-2లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సిడిపిఓ పద్మావతి సూచనల మేరకు "కిషోరి వికాసం-మన పిల్లలు మన భవిష్యత్తు" సమ్మర్ స్పెషల్ క్యాంపు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల కోసం రూపొందించిన సమ్మర్ క్యాలెండర్-2026లో భాగంగా మే 1 నుండి జూన్ 9 వరకు ప్రతి మంగళవారం,శుక్రవారం రోజుల్లో మొత్తం 12 దశలుగా కిషోరి వికాసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా యర్రవరం సచివాలయం-2లో 12వ సెషన్ గ్రామసభను నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి బాల్య వివాహాల నిరోధం,బాలికల భద్రత, విద్య ప్రోత్సాహం,గ్రామస్థాయి నిర్ణయాల్లో భాగస్వామ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అలాగే పిల్లల పట్ల తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలపై కూడా చర్చించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ చక్రవేణి, ప్రధానోపాధ్యా యులుకన్న బాబు, మహిళా పోలీస్ అంజలి, వెల్ఫేర్ అసిస్టెంట్ తులసి, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం అరుణ,ఆశా వర్కర్ ఈశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు ఎస్.ఎల్.బి నాగమణి,పి అనంతలక్ష్మి, పలువురు కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటిలో బీఎల్ఓలకు ఓటర్ల జాబితా సవరణ

పై అవగాహన కార్యక్రమం



**రాయచోటి జూన్ 09 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా అధికారి ఆదేశాల మేరకు రాయచోటిలోని సాయి శు భ కళ్యాణ మండపంలో 128-రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గ బూత్ లెవెల్ అధికారులకు (బిఎల్ఓ) ప్రత్యేక శిక్షణ (సర్) కార్యక్రమం నిర్వహించారు. రాయచోటి ఈఆర్ఓ మరియు ఆర్డీఓ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇంటింటి సర్వే, ఓటరు వివరాల ధృవీకరణ మరియు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో నియమ నిబంధనలను సమర్థవంతంగా అమలు చేస్తూ ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు, బీఎల్ఓలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ నమోదు కు ప్రతి ఒక్కరూ సహకరించాలి.



**రామాపురం జూన్ 09 ప్రజా జ్యోతి** ఓటర్ నమోదుకు కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని రామాపురం మండల టిడిపి అధ్యక్షుడు సురేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం టిడిపి నాయకులు కార్యకర్తలు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్లు బిఎల్ఎ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నియమించిన బిఎల్వోలు చేస్తున్న ఓటర్ మ్యాపింగ్ ను ప్రతి ఒక్క ఓటర్ మ్యాపింగు చేయించుకోవాలన్నారు. ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ ఓటర్ మ్యాపింగ్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలా లేని పక్షంలో ఓటు తొలిగిపోయే పరిస్థితులు ఉన్నాయని అన్నారు.ప్రతి ఒక్కరూ బిఎల్వోలుకు సహకరించి ఓటు నమోదు చేయించుకోవాలన్నారు. ఈనెల 15 నుంచి డోర్ టు డోర్ బిఎల్వోలు తిరిగి ఓటర్ కార్యక్రమం చేస్తామన్నారు. ప్రతి కార్యకర్త బూతు లెవల్ లో పార్టీ కోసం కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు. స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం జెండా ఎగురవేయాలన్నారు. దాని కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ వినోద్ కుమార్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటరమణ, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్, టిడిపి నాయకులు ఎం ఎల్ వెంకటరామిరెడ్డి, భవనం వెంకటరమణ రెడ్డి, సహదేవ రె,డ్డి మహబూబ్ బాషా, దేవదర్శన్ రెడ్డి, రాంబసిరెడ్డి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, రామాంజిరెడ్డి, ధనుంజయ, ఐ టి డి పి నాయకులు నాగభూషణ్ రెడ్డి,ఓబులేసు, గణేష్, మల్లికార్జున, , టీడీపీ నాయకులు కార్యకర్తలు యూనిట్ మరియు బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

# మంత్రి చొరవతో చిట్లూరు హరిజనవాడ తాగినీటికి పరిష్కారం.

మండల శాఖ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి.

నీళ్లు పుష్కలంగా పడడంతో ఆనందోత్సవంతో మంత్రికి ధన్యవాదాలు తెలుపుకుంటున్న చిట్లూరు హరిజనవాడ గ్రామస్తులు



**రామాపురం జూన్ 09 ప్రజా జ్యోతి** రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి నియోజకవర్గం టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి చొరవతో రామాపురం మండలంలోని చిట్లూరు గ్రామం హరిజనవాడలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో సమస్య పరిష్కారమైనట్లు రామాపురం మండల శాఖ అధ్యక్షుడు గాలివీటి సురేందర్ రెడ్డి. అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్లూరు హరిజనవాడ గ్రామంలో గత కొన్ని రోజులుగా తాగినీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈ విషయాన్ని ఆ గ్రామానికి చెందిన. రాజంపేట పార్లమెంట్ టిడిపి కార్యనిర్వ కార్యదర్శి వెంకటరమణ, మరియు ఆ గ్రామ టిడిపి నాయకులు,గ్రామస్తులు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెంటనే స్పందించి ఆ గ్రామానికి మంగళవారం బోరు బండి పంపించి బోర్ వేయగా సుమారు మూడు ఇంచులు నీళ్లు పడ్డాయన్నారు.దీంతో ఆ గ్రామస్తులు మా గ్రామానికి శాశ్వత త్రాగునీటి సమస్య మంత్రి రాంప్రసాద్ రెడ్డి పరిష్కరించినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపి గ్రామంలో ప్రజలుసంబరాలు చేసుకున్నారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మదనపల్లి తహసీల్దార్ టి. మాధవి



**మదనపల్లి, జూన్ 09 ప్రజా జ్యోతి** మదనపల్లి నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన టి. మాధవి మంగళవారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ టి. మాధవి జిల్లా కలెక్టర్‌కు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మదనపల్లి మండల పరిధిలోని రెవెన్యూ శాఖ పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు,జిల్లా అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# ఒడిస్సా మద్యం బాటిళ్ళతో పట్టుబడిన వ్యక్తికి జైలుశిక్ష.

ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.



**శ్రీకాకుళం** పాతపట్నం ఒడిస్సా రాష్ట్రం నుండి ఒడిశా మద్యం బాట్లను ఆంధ్ర ప్రదేశ్ కు తీసుకుని వచ్చి పట్టుబడిన వటుకుల్ల శంకరరావు అనే వ్యక్తికి పాతపట్నం జూనియర్ సివిల్ జడ్జ్ మానెమ్ రోషిణి ఆరు నెలల పదిహేను రోజుల జైలు శిక్ష విధించినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కోట కృష్ణారావు తెలిపారు. ఈ కేసును 2022 వ సంవత్సరం అక్టోబర్ నెలలో అప్పటి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సబ్ ఇన్స్పెక్టర్ దస్తగిరి దాడి చేసి కేసు నమోదు చేయగా, తాను చార్జ్ షీట్ ఫైల్ చేయడమైనదని కృష్ణారావు తెలిపారు.

# దాడిశెట్టి రాజాను మర్యాదపూర్వకంగా కలిసిన పెదిరెడ్ల సురేష్

--రాజా ఆశీస్సులతో రాష్ట్ర వైసిపి రైతు విభాగ జాయింట్ సెక్రటరీగా పెదిరెడ్ల సురేష్ నియామకం

-- వైసీపీ శ్రేణులతో భారీగా తరలివెళ్లి రాజాకు కృతజ్ఞతలు తెలియజేసిన సురేష్



**కాకినాడ జిల్లా జూన్ 9 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** తుని మండలం ఎస్ అన్నవరంలోని వైసీపీ కార్యాలయంలో మాజీ మంత్రి,కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షుడు దాడిశెట్టి రాజాను రాష్ట్ర రైతు విభాగ జాయింట్ సెక్రటరీ పెదిరెడ్ల సురేష్ తొండంగి మండల వైసీపీ నాయకులు,కార్యకర్తలతో మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగ జాయింట్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా పెదిరెడ్ల సురేష్ దాడిశెట్టి రాజాను మర్యాద పూర్వకంగా దాడిశెట్టి రాజాను కలిసి కృతజ్ఞతలు తెలియచేసారు.రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్రెడ్డికు,దాడిశెట్టి రాజాకు పెదిరెడ్ల సురేష్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పెదిరెడ్ల సురేష్ మాట్లాడుతో రైతుల సంక్షేమం కోసం పార్టీ ఆదేశాల మేరకు మరింత చురుకుగా పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తొండంగి మండలానికి చెందిన వైసీపీ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని పెదిరెడ్ల సురేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకుంటాం తహసిల్దార్ బాలకిషన్



**కంబదూరు జూన్ 9: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశపు భవనం నందు మంగళవారం ఎంపీపీ కురుబ లక్ష్మి దేవమ్మ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం జరుగగా , మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని సభా దృష్టికి తీసుకెళ్లగా , సానుకూలంగా స్థానిక తహసీల్దార్ బాలకిషన్ స్పందించి , వెనువెంటనే స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు..అదేవిధంగా భవన నిర్మాణం కోసం మండల గ్రాంట్ తరుపున 4 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తామని ఎంపీపీ కురుబ లక్ష్మి దేవమ్మ ప్రకటించారు.

# ఎర్రాయి చెరువు గ్రామం లో తాగు నీటి ఇబ్బందులు

విద్యుత్ మోటార్లతో తొలగించి దాహం తీర్చండి ఎర్రాయి చెరువు గ్రామ ప్రజలు



**కాట్రేనికోన** ప్రజాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండల పరిధిలోని ఉప్పూడి పంచాయితీ ఎర్రాయి చెరువు గ్రామం లో తాగునీటి కష్టాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామానికి రెండు రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా చేస్తున్నారని, అవి కూడా సక్రమంగా రావడం లేదని, తమది చివరి గ్రామం కావడంతో ఎగువన ఉన్న ప్రజలు విద్యుత్ మోటార్ లతో నీటిని తోడేస్తుండడంతో తమకు తాగునీరు అందడం లేదని మంగళవారం తమ ఆవేదనను మీడియాకు తెలియజేశారు. భూమి లోపల గుంతలలో పైప్లైన్ల ద్వారా వచ్చే నీటిని తాము పట్టుకొని జీవనం సాగిస్తున్నామని ఆ నీళ్లు కూడా సక్రమంగా రావడం లేదని అధికారులు స్పందించి తమ తాగునీటి ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు. ఎండలు రోజురోజుకు పెరుగుతుం డడంతో తాగునీటి సమస్యలు మ రింత ఎక్కువ అయ్యాయని మా గ్రామానికి తాగునీరు రావాలంటే విద్యుత్ మోటర్లు తొలగించాలని ప్రభుత్వాన్ని అధికారులు కోరుతున్నామని మోటార్లు తొలగించి మా దాహం తీర్చాలని అధికారులు కోరుతున్నామన్నారు

# ఉపాధి కల్పన దిశగా ఏం.ఎస్.ఏం.ఈ పార్కులు ఏర్పాటు

- వి.ఆర్ గూడెం లో రూ.10.45 కోట్ల రూపాయలతో ఎం.ఎస్.ఎం.ఈ పార్కు కు శ్రీకారం
- రాపాక గ్రామంలో రూ.19 కోట్లతో జరిగిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్
- కూటమి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ ఏం.ఎస్.ఏం.ఈ పార్కు ల ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు
- కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో శరవేగంగా గ్రామాల అభివృద్ది : కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు
- దూరదృష్టి గల నాయకుడు చంద్రబాబు 175 నియోజకవర్గాల్లో ఎం.ఎస్.ఎం.ఈ పార్కుల ఏర్పాటుకు శ్రీకారం
- గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రావు
- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
- గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం ప్రతీ ఒక్క హామీని నెరవేర్చడమే ధ్యేయం
- ప్రాంతీయ అభివృద్ధికి ఈ ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ కీలకమైన మైలురాయిగా నిలుస్తుంది : ఎమ్మెల్యే కూన రవికుమార్









**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ప్రాంతాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారిస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం సూక్ష్మ , చిన్న ,మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు పొందూరు మండలం వెంకటరాయుని గూడెం ( వి.ఆర్ గూడెం ) గ్రామంలో రూ.10.45 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఏం.ఎస్.ఏం.ఈ పార్కు శంకుస్థాపన కార్యక్రమాన్ని మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెర్ప్,ఎం.ఎస్.ఎం.ఈ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ,కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మండలం రాపాక గ్రామంలో రూ.5 కోట్ల 19 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రహదారులు, కాలువలు, హెల్త్ సెంటర్, గ్రామ సచివాలయ భవనం, జల్ జీవన్ మిషన్ (జేజేఎం) పథకం కింద ఇంటింటికీ మంచినీటి కుళాయిల ఏర్పాటు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కష్టపడే వ్యక్తుల జిల్లాగా పేరున్న శ్రీకాకుళం కు ఉపాధిని దగ్గర చేయాలనే ఉద్దేశ్యంతోనే ఏం.ఎస్.ఏం.ఈ పార్కులను విస్తృతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ పార్కుల ఏర్పాటు ద్వారా వలసలను నివారించి యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. స్థానికంగా ఉపాధిని చేరువ చేయాలన్న లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏం.ఎస్.ఏం.ఈ పార్కులను ఏర్పాటు చేస్తూ వికేంద్రీకరణ లక్ష్యంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయన్నారు. ప్రతీ ఇంటి నుండి ఒక ప్రారిశ్రామిక వేత్త ఉండాలన్నదే చంద్రబాబు నాయుడు లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏం.ఎస్.ఏం.ఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో పార్ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుం దన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల నాయకుడని ,175 నియోజకవర్గాల్లో ఎం.ఎస్.ఎం.ఈ పార్కులు ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించి రాష్ట్రంలో వలసలు నివారించేందుకు ఆయన కృషి చేస్తు న్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వల్ల జీవన ప్రమాణాలు మెరుగుపడటం తో పాటు చిన్న ,మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి వహించిందన్నారు. రహదారులు, కాలువలు, ఆరోగ్య కేంద్రాలు, తాగునీటి సదుపాయాలు వంటి అంశాల పై విస్తృతంగా నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడం ద్వారా గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్నామని చెప్పారు.ఈ ప్రాజెక్టులు గ్రామ ప్రజల మౌలిక సదుపాయాల అవసరాలను తీర్చడంతో పాటు గ్రామ అభివృద్ధికి కొత్త దిశను చూపనున్నాయని పేర్కొన్నారు.ప్రాంతీయ అభివృద్ధికి ఈ ఎం.ఎస్. ఎం.ఈ పార్క్ కీలకమైన మైలు రాయిగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని సుజాత , జనసేన ఇన్చార్జి పేడ రామ్మోహన్ , మార్పొడ...

# దళితుల స్మశానాన భూములని ఆక్రమించుకోవడానికి తీవ్రంగా ఖండించిన






**- బీసీ వి అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ**

**పుట్టపర్తి : ప్రజా జ్యోతి న్యూస్: జూన్ 09:** శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి:శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి రూరల్ మండలం బత్తలపల్లి గ్రామంలోని దళితుల స్మశానాన్ని ఆక్రమించుకోవాలనే దురుద్దేశంతో గత అనేక సంవత్సరాల నుంచి దళితుల స్మశానంగా ఉపయోగించుకుంటున్న ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణాల వారు స్మశానం నేషనల్ హైవేకి దగ్గరగా ఉండటం వలన అదే విధంగా సదరు అక్రమ దారుడు వ్యవసాయ భూమికి దగ్గరగా ఉండటం వలన స్మశానాన్ని ఆక్రమించుకొని అధిక ధరలకు అమ్ముకోవాలనే ఒక దురుద్దేశంతో చివరికి దళితుల ఆత్మగౌరానికి సంబంధించిన స్మశానాని కూడా ఆక్రమించుకున్న దుర్మార్గులున్న సమాజాన్ని నేడు మనం చూస్తున్నాం ఈ విషయాన్ని తెలుసుకున్న శివరామకృష్ణ న్యాయవాద హైకోర్టు వ్యవస్థాపక అధ్యక్షుడు బహుజన చైతన్య వేదిక తన బృందముతో కలిసి గ్రామస్తులతో ధ్వంసం చేసిన స్మశానాన్ని పరిశీలించడం జరిగినది మరణించిన అనంతరం పూడ్చుకోవడానికి అవసరమైన ఆరడుగుల స్థలం కోసం పోరాడి ఆత్మగౌరవం కాపాడుకుంటున్న జాతి ఏదైనా ఉందంటే అది దళిత జాతి ఈ రకంగా కేటాయించిన దళిత స్మశానాలు కూడా ఆక్రమించుకునే దౌర్భాగ్య పరిస్థితిలో ఎక్కడైనా ఉన్నాయంటే అవి మన సమాజంలోనే అనే విషయాన్ని మనం గమనిస్తున్నాం దళితులు సామాజికంగా ఆర్థికంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం వారు గాని అనేక కమిషన్లు కమిటీలు వేసినప్పటికీ వాటిని సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రజా ప్రతినిధులు మంత్రులు అధికారులు నిర్లక్ష్య వైఖరి వలన నేడు దళితులు అనేక రకాలుగా సమస్యలను ఎదుర్కొంటూ అవమానాలు పాలవుతూ సామాజికంగా ఆర్థికంగా ఇంకా ఎక్కువ శాతం మంది వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటూ తనకు జరిగిన అన్యాయాన్ని ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో నేడు దళిత గిరిజనులు ఉన్నారంటే దానికి కారణం ప్రజా ప్రతినిధుల అధికారుల చైతన్యం చేయవలసిన సమాజమా అనే విషయాలు నేడు ఉత్పన్నమవుతున్నాయి తన జాతి ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమ కోసం భద్రత కోసం సామాజిక న్యాయం కోసం చట్టాలు చేసి తన జాతిని అన్ని రకాలుగా ఆదుకొని రక్షణగా ఉంటారని భావించి దళిత గిరిజనులను చట్టసభలకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అవకాశం కల్పిస్తే నేడు వారు పార్టీ విధేయత పట్టంకట్టి తన జాతి సమస్యలను గాలికొదిలేసిన పరిస్థితులను నేడు మనం గమనిస్తున్నాం కనీసం ఇకనైనా దళిత ప్రజా ప్రతినిధులు అధికారులు దళితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించి వారిని సామాజికంగా ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తారని ఆశిద్దాం అనే విషయాన్ని శివ రామ కృష్ణ తెలియజేసినాడు ఈ దుర్ఘటనకు సంబంధించిన విషయాలను మరియు బత్తలపల్లి గ్రామ కాలనీలో మౌలిక సదుపాయాల గురించి పుట్టపర్తి రెవెన్యూ డివిజన్ ఆర్డిఓ కుమారి సువర్ణ దగ్గర చర్చించి అనంతరం ఈ ఘాతకానికి పాల్పడిన వారిపై పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రుద్దం బాబు ప్రసాద్ చైతన్య వేదిక నాయకులు శెట్టిపల్లి నరసింహులు బత్తలపల్లి గ్రామస్తులైన బత్తలపల్లి నరసింహులు శెట్టిపల్లి మూర్తి నాగరాజు ప్రకాష్ ఆదినారాయణ శ్రీనివాసులు సోము రాఘవ మరియు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు

# కొట్టే భవ్య హర్షిణి స్టోర్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రం 50 రోజులు పూర్తి



**నందలూరు జూన్ 09 ప్రజా జ్యోతి** నందలూరు మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర జనసేన నాయకుడు కొట్టే భవ్య హర్షిణి స్టోర్(కేబియస్) యాజమాని కొట్టే శ్రీహరి ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రం 50 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మంచి మనిషి పల్లె రెడ్డి ప్రసాద్ సహకారంతో 500 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయ్యడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నందలూరు మాజీ మండల అధ్యక్షులు శ్రీ సౌమ్యనాథస్వామి ఆలయ ధర్మకర్త, క్లాస్ 1 కాంట్రాక్టర్ పల్లె సుబ్రమణ్యం గారు ఆయన కుమారుడు కృష్ణ గారు పాల్గొని ఎండలకు ఇబ్బంది పడుతున్న ప్రయాణీకులకు,ప్రజలకు ,స్థానిక వ్యాపారు లకు చల్లని మజ్జిగను పంపిణి చేశారు.అలాగే ఈరోజు తొట చెంగాల్ రాయుడు సహకారం తో చల్లని మంచినీరు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నారపుశెట్టి శివ,రమణ, మాజి సర్పంచ్ రాము, హోటల్ శివ,డాల,రామకృష్ణ, యంపీ రావు,యల్లరెడ్డి,కొట్టే ధనుష్ స్థానికులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని నిరసన



**రాయచోటి జూన్ 09 ప్రజా జ్యోతి** సిపిఐ (ఎంఎల్)బరేషన్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వ ర్యంలో రాయచోటి స్థానిక తహస ల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది ఈ సందర్భం గా సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావు లూరి విశ్వనాధ సిపిఐ (ఎంఎ ల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయ కులు వై వి శివయ్య లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వలన ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని వారు ఎద్దేవాచేశారు డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు అమాంతంగా నాలుగు సార్లు పెంచుకుంటూ పోవడం కేంద్ర ప్రభుత్వం పనిగా పట్టుకున్నదని వారు ఆరోపించారు కేంద్ర ప్రభుత్వం ప్రజలపై చేస్తున్న దాడిని ప్రజలు తిప్పి కొట్టాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలకడమే పనిగా పెట్టుకున్నదని అన్నారు రాష్ట్ర ప్రజల పట్ల ఏమాత్రం కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని వారు విమర్శించారు వెంటనే పెట్రోల్ గ్యాస్ ధరలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు మాధవరం గ్రామం. ఇన్ చార్జీ మల్లికార్జున నాయుడు సుజాత సుబ్బమ్మ పి డి ఎస్ యు జిల్లా నాయకులు శెట్టిపల్లి సాయికుమార్, దుర్గాప్రసాద్, ఏఐసిసి టీ యూ నాయకులు వీరభద్ర తదితరులు పాల్గొన్నారు.

# అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యములో భజన పుస్తకాలు అందజేత.........



**చాగలమర్రి , జూన్ 09(ప్రజాజ్యోతి న్యూస్) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగల మర్రి పట్టణములో స్థానిక పూల అంగళ్ల దగ్గర జాంబ వంతుని దేవాలయంలో మంగళవా రం భజనకు వచ్చిన భక్తులకు అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యములో భజన పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యములో జాంబవంతుని విశేష పూజలు జరిపించారు.సమరసత సేవా ఫౌండేషన్ చాగలమర్రి మండల కన్వీనర్ యల్లంపల్లె లక్ష్మీదేవి ఆధ్వర్యములో భజన కార్యక్రమం ప్రతి మంగళవారం నిర్వహిస్తున్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడ్డు వేణుగోపాల్ రెడ్డి , నిచ్చనమెట్ల ఉషారాణి , యల్లంపల్లె భాగ్యలక్ష్మి , కాశీనాథ్ , నాగేశ్వరీ , భవ్య , బోధనం లక్ష్మీదేవి , ఉల్లి అమ్మణ్ణి సుగుణ , మల్లిక , రమ్మంజనమ్మ , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

# కూటూరు సంతలో మహిళల భద్రత, సైబర్ నేరాలు, గంజాయిపై అవగాహన కార్యక్రమం

**ప్రజల్లో చైతన్యం నింపిన కూనవరం ఎస్సై రామకృష్ణ, మహిళా ఎస్సై లతాశ్రీ**



**కూనవరం, జూన్ 9: ప్రజా జ్యోతి** కూనవరం మండలంలోని కూటూరు సంతలో మంగళవారం కూనవరం ఎస్సై బి. రామకృష్ణ మరియు మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై ఎల్. లతాశ్రీ సంయుక్తంగా అవగాహన సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ క్రైమ్ మోసాలు, గంజాయి వినియోగం మరియు అక్రమ రవాణా వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు వివరంగా అవగాహన కల్పించారు. మహిళలు తమపై జరిగే వేధింపులు, నేరాల విషయంలో భయపడకుండా వెంటనే పోలీసు లను సంప్రదించాలని సూచించారు. అలాగే మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, కాల్స్, సందేశాలకు స్పందించవద్దని హెచ్చరించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని పేర్కొంటూ వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసు అధికారులు అందించిన సూచనలు, అవగాహన సందేశాలను ఆసక్తిగా విన్నారు.

# కిషోర్ బాలికలను సాధికారతను సాధించాలి






**అడ్వకేట్ ఖైరన్.**

**రామాపురం జూన్ 09 ప్రజా జ్యోతి** కిషోర్ బాలికలను సాధికారితను సాధించడంలో సమస్యలను ఎలా అధిగమించాలని అడ్వకేట్ ఖైరన్ అన్నారు. లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రామాపురం మండలం గువ్వల చెరువు సెక్టార్ పరిధి లోని గువ్వల చెరువు అంగన్వాడి కేంద్రం నందు మంగళవారం కిషోరీ వికాసం వేసవి సెలవుల శిక్షణా కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ వై అరుణకుమారి ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషోరీ బాలికలు సాధికారతను సాధించటం లో సమస్యలను ఎలా అధిగమించాలి. పోక్సో చట్టం గురించి, వారి యొక్క హక్కుల గురించి , బాల్య వివాహాల గురించి తెలియ చేశారు. కౌమర దశలో 11 -19 సంవత్సరాల ఉన్న కిషోర్ బాలికల శారీరక మానసిక వికాసానికి మరియు సాధికారిత కు పోషక ఆహారము వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆత్మవిశ్వాసం.చాలా అవసరం అన్నారు. ఈ దశలో వారి ఆరోగ్య రక్షణ మరియు భవిష్యత్తు కోసం ప్రభుత్వం అనేక ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. ఆరోగ్యం మరియు సాధికారిక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ పలు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. తరచుగా వచ్చు రక్తహీనతను నివారించడానికి ఐరన్ మరియు పాలిక్ యాసిడ్ మందులు పంపిణీతో పాటు అవసరమైన 600 క్యాలరీల పోషకం ఆహారాన్ని అంగన్వాడి కేంద్రాల ద్వారా అందజేస్తున్నారని అన్నారు. పౌష్టికాహారం లోపం లేకుండా పండ్లు ఆకుకూరలు మరియు చిరుధాన్యాలు ప్రతిరోజు ఆహారంలో భాగంగా తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను ఉండడం ద్వారా భవిష్యత్తులో వచ్చే ఆరోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చునని అన్నారు. రుతుస్రావ సమయంలో తగిన జాగ్రత్తలు మరియు శానిటరీ ప్యాట్స్ వాడడం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఎస్ సూపర్వైజర్ అన్నకుమారి.అంగన్వాడి టీచర్స్. ఆయాలు. తల్లులు , కిషోర్ బాలికలు ప్రజలు పాల్గొన్నారు.

# కూటమి రెండేళ్ల వైఫల్యాల పాలనపై వైఎస్సార్సీపీ ధ్వజం





**-- ముమ్మిడివరంలో ఘనంగా టౌన్ హాల్ సదస్సు**

**ముమ్మిడివరం ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం, ముమ్మిడివరం మండలం, పల్లిపాలెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన కళ్యాణ వేదిక వద్ద ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "కూటమి రెండేళ్ళ పాలన" పై భారీ టౌన్ హాల్ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముమ్మిడివరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు వైఎస్సార్సీపీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సదస్సును ఉద్దేశించి పొన్నాడ వెంకట సతీష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గత రెండేళు ్లగా ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను మరియు నెరవేరని ఎన్నికల హామీలను తీవ్రంగా ఎండగట్టారు. ఈ సదస్సులో ముఖ్యంగా కింది ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించారు: రైతాంగ సంక్షోభం: కూటమి ప్రభుత్వ హయాంలో గడిచిన రెండేళ్లుగా రైతులకు సరైన మద్దతు ధర కరువైందని, విత్తనాలు, ఎరువుల కొరతతో పాటు సాగునీటి నిర్వహణ లోపం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు, యువత ఆక్రందనలు: మహిళా సాధికారతకు సంబంధించిన పథకాలను అటకెక్కించారని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. కృశించిపోతున్న విద్యా వ్యవస్థ: ఫీజు రీఇంబర్స్మెంట్, విద్యార్థుల వసతి దీవెన వంటి విద్యా పథకాల నిలిపివేత కారణంగా పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చర్చించారు. ప్రజా సంక్షేమానికి పాతర: గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో నిరుపేదలకు నేరుగా అందిన అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను, పెన్షన్లను ప్రస్తుత ప్రభుత్వం రాజకీయ కక్షలతో నిలిపివేసి ప్రజా ద్రోహానికి ఒడిగట్టిందని ధ్వజమెత్తారు.

**కార్యకర్తలకు దిశానిర్దేశం:**

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, వైఫల్యాలను గ్రామగ్రామాన ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని, స్థానిక ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడాలని శ్రీ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ గారు పార్టీ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. ఈ టౌన్ హాల్ సదస్సులో పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీ పితాని బాలకృష్ణ ,ముమ్మిడివరం నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్ ,రాష్ట్ర పార్టీ ాజుజ మెంబర్ కాశీ బాల ముని కుమారి , పెన్మెత్స చిట్టిరాజు , సూరిబాబు రాజు ,ఢిల్లీ నారాయణ ,పెయ్యిల చిట్టిబాబు ,నాతి సత్యనారాయణ ,కమిడి ప్రవీణ్ కుమార్,మండల అధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతి రాజు , కాదా గోవింద్ కుమార్ ,జగతా బాబ్జీ , బొంతు శ్రీనివాస్ ,నల్లా నరసింహమూర్తి ,ాజ లు ముదునూరి సతీష్ రాజు ,దొమ్మేటి సామ్యూల్ సాగర్ ,కుడిపూడి శంకర్రావు , నేల కిషోర్ ,వీరా లు కోలాటి సత్యం మరియు సత్యవతి, కోలా బాబ్జీ ,మిరియం జ్యోతి ,కోన వెంకట శ్రీనివాస్ ,మనేపల్లి సత్యనారాయణ (మాజీ జెడ్పిటిసి) ,ఏడిది సుబ్బారావు,కాశి రామకృష్ణ గారు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోని, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ విభాగాల వైఎస్సార్సీపీ అధ్యక్షులు, అగ్రనాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.

# పేద ప్రజల పాలిట సంజీవని సీఎం ఆర్ఎఫ్-ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**--క్యాంపు కార్యాలయంలో రూ.25.7 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**--కూటమి నాయకులతో పాటు పాల్గొన్న నియోజకవర్గ పరిశీలికురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి**

**కాకినాడ జిల్లా జూన్ 9 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) పేద ప్రజల పాలిట సంజీవని వంటిదని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పేర్కొన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలు కుటుంబాలకు రూ.27.2 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సత్యప్రభ అందజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలికరాలు పెచ్చెట్టి విజయలక్ష్మి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రాణాధారంగా నిలుస్తోందన్నారు.వైద్య ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ఎంతో ఉపశమనం కలిగిస్తోందని చెప్పారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆమె అన్నారు. సీఎంఆ



ర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాకి ఈ సందర్భంగా కృత జ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమం లో రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్, ఎంపీపీలు గొల్లపల్లి బుజ్జి, గంటిమల్ల రాజ్యలక్ష్మి, సిబిఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్, నియో జకవర్గ తెలుగు యువ అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్,ఏలేశ్వరం మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,కూటమి నాయకులు వీర్ల సూరిబాబు,గొంతిన సురేష్,అలమండ చలమ య్య,బొదిరెడ్డి గోపి,మూది నారాయ ణస్వామి,యిటంశెట్టి సూర్య భాస్కర్,బుద్ధ సూర్యప్రకాష్, బొల్లు చిన్నోడు,బొండాడ నారా యుడు,బస్వా మహాలక్ష్మి ప్రసాద్,మైరాల కనకారావు,ఇళ్ల అప్పారావు, నూక ాతాటి ఈశ్వరుడు, జిగటాపు సూరిబాబు, నిమ్మల రాం బాబు, కోలా ధనబాబు,రామకుర్తి కామేష్,సూతి ప్రభాకర్, చక్కపల్లి నవీన్,కొప్పన నాని,సుంకర భవాని, శెట్టిబ త్తుల నాని, పోటు నాని,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాపాక గ్రామంలో టీడీపీకి భారీ చేరికలు

**- వైసిపి నుండి టీడీపీ పార్టీలోకి చేరిన 180 మంది**

**- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు , మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కూన రవికుమార్ సమక్షంలో కండువా కప్పి పార్టీలోకి ఘన స్వాగతం**





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం రాపాక గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ,సెర్ప్ ,ఎం.ఎస్.ఎ.ఈ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ,ఎమ్మెల్యే కూన రవికుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో వైఎస్సార్సీపీ పార్టీకి చెందిన 180 మంది కూన రవికుమార్ సమక్షంలో జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మండల తెలుగు యువత అధ్యక్షులు కంబాపు శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరికి మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, కొండపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కూన రవికుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలే స్వచ్ఛందంగా టిడిపి లోకి చేరుతున్నారన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామీణాభివృదికి మరింత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పారదర్శక పాలనకు కూటమి ప్రభుత్వం నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శంకర భాస్కర రావు,మండల తెలుగు యువత అధ్యక్షులు కంబాపు శ్రీనివాస్ రావు, పి. ఏ.సి.ఎస్ మాజీ అద్యక్షులు కూన వెంకట సత్యన్నా రాయణ ,జిల్లా టి. ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణ రావు , జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి ,బ్రహ్మనాయుడు, కొంచాడ చిన్నం నాయుడు ,కొంచాడ గొల్లయ్య , కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రతీ కిలో విత్తనానికి రూ. 10 రాయితీ**

**- విత్తనాల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రావు , ఎమ్మెల్యే కూన రవికుమార్**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం రాపాక రైతు సేవా కేంద్రం లో ఖరీఫ్ 2026 పంట కాలానికి వరి ,పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు , కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను సకాలంలో అందించి అధిక దిగుబడులు సాధించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు . వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతీ కిలో విత్తనానికి 10 రూపాయల రాయితీ అందించాలని ప్రభుత్యం నిర్ణయం తీసుకుందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ రణస్థలం ఏ.డి శ్రీనివాస రావు , మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం శ్రీనివాస బాబు , టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కంబాపు శ్రీనివాస్ రావు,పి. ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ, జిల్లా టి. ఎన్.టి.యు.సి అధ్యక్షులు గాడు నారాయణరావు, రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ,నాల్గవ ఎంపీటీసీ బాడాన హారిక కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయచోటిలో బీఎల్ఓలకు ఓటర్ల జాబితా సవరణపై అవగాహన కార్యక్రమం




**రాయచోటి జూన్ 09 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు రాయచోటిలోని సాయి శుభ కళ్యాణ మండపంలో 128-రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గ బూత్ లెవెల్ అధికారులకు (బిఎల్ఓ) ప్రత్యేక శిక్షణ (సర్) కార్యక్రమం నిర్వహించారు. రాయచోటి ఈఆర్ఓ మరియు ఆర్డీఓ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇంటింటి సర్వే, ఓటరు వివరాల ధృవీకరణ మరియు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో నియమ నిబంధనలను సమర్థవంతంగా అమలు చేస్తూ ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు, బీఎల్ఓలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# చూచిరేవుల గూడెంను 41 కాంటూరులో చేర్చి పోలవరం ప్యాకేజీ ఇవ్వాలి



**-- రాజ్యసభ సభ్యుడు పాకాల వెంకట సత్యనారాయణకు వినతి**

**కూనవరం జూన్ 9 ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా కూనవరం మండలం చూచిరేవుల గూడెం గ్రామాన్ని 41 కాంటూరు పరిధిలో చేర్చి పోలవరం నిర్వాసితుల ప్యాకేజీ అందించాలని కోరుతూ గ్రామ ప్రతినిధులు రాజ్యసభ సభ్యులు పాకాల వెంకట సత్యనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలను వివరించి, పోలవరం ప్రాజెక్టు ప్రభావిత గ్రామంగా గుర్తించి ప్రభుత్వం నుంచి రావలసిన పునరావాస, పునరుద్ధరణ ప్రయోజనాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వినతిప త్రాన్ని స్వీకరించిన రాజ్యసభ సభ్యులు సమస్యను పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెండేళ్ల కూటమి పాలన విఫలం

## రెండేళ్లపాలనలోనే రూ 3.5 లక్షలకోట్ల అప్పులు.. అభివృద్ధి మాత్రం శూన్యం

## సూపర్ సిక్స్ పేరుతో సూపర్ మోసంకొత్త పెన్షన్లు, పక్కా గృహాలు లేవు..నిరుద్యోగ భృతి లేదు

## మొదటి ఏడాది పాలనలో అమ్మఒడి, రైతు భరోసా ఎగురగొట్టారు..

## ప్రస్తుతం కొనసాగుతున్న 26 జిల్లాల గెజిట్ ప్రకారం రాయచోటి జిల్లా కేంద్ర హోదాను

## యధాతథంగా కొనసాగించాలిప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా తీర్పును కోరుతూ ఈ నెల 12 న

## రాయచోటిలో శాంతియుత ర్యాలీ రాయచోటిలో జరిగిన మీడియా సమావేశంలో కూటమి పాలనపైన,

## వైపల్యాలపైన ధ్వజమెత్తిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి జూన్ 09 ప్రజా జ్యోతి** రెండేళ్ల కూటమి పాలన అన్ని రంగాలలో విఫలం అయ్యిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటిలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిరెండు సంవత్సరాలు పూర్తవుతోందన్నారు. దాదాపుగా యాభై శాతం పాలన అయిపోయి వచ్చిందన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో భాగంగా యాభై శాతం కాలం పూర్తవుతోందని , వాళ్లు ఎన్నికలలో ఇచ్చిన హామీలును నెరవేర్చక పోవడం, రాష్ట్ర అభివృద్ధిని తిరోగమనంగా చేయడం ప్రజల యొక్క మనుగడను ప్రశ్నార్థకంగా మార్చి అన్ని రంగాలలో వైఫల్యం చెందారన్నది స్పష్టంగా కనబడుతోందన్నారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో వైఫల్యాల గురించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు మండల స్థాయిలో కూడా పట్టణంలో మండల స్థాయిలో కూడా వివిధ స్థాయిలలో నిరసన వ్యక్తం చేశారు అలాగే ఈ నెల 12వ తేదీన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అందరి సహాయ సహకారులతో ప్రజల మద్దతుతోఈ 12 తేదీన ఈ ప్రభుత్వం పైన ఈ ప్రభుత్వ వైఫల్యాల పైన మేమందరం కూడా నినాదం చేస్తూ శాంతియుతంగా కూడా ర్యాలీ చేయబోతున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడింది కానీ వారి యొక్క బాధ్యతను విస్మరించారన్నారు. ఒక ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలలోనే గత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు ఎంతో ఉదారంగా ఇచ్చి దేశంలో ఏ రాష్ట్రంలోఇవ్వని విధంగా ప్రజలకు డి బి టి ద్వారా దాదాపుగా రూ 3 లక్షల కోట్లను అందించిందన్నారు, కరోనా లాంటి మహమ్మారి ఉన్నా కూడా మూడు లక్షల ముప్పై మూడు వేల కోట్ల రూపాయలను ఐదేళ్ల కాలంలో అప్పులు చేయడం జరిగిందన్నారు.వాళ్లకున్నటువంటి మీడియా అనుకోండి, వాళ్ళకున్నటువంటి శక్తి సామర్థ్యాలతో తప్పుదోవ పట్టించుకునే విషయంలో నాలుగు అడుగులు ముందుకేసి రూ 10 లక్షల కోట్లను జగన్ ప్రభుత్వం అప్పు చేసిందని దుష్ప్రచారం చేశారని అయితే జగన్ ప్రభుత్వం దిగిపోయేసరికి అప్పులు రూ 3.30 లక్షల కోట్లే నని అన్ని గణాంకాలుతో సహానిర్ధారణ అయ్యిందన్నారు. ఆ 3.33 లక్షల కోట్ల అప్పులలో గత టి డి పి ప్రభుత్వంలో చేసిన అప్పులు కూడా జమ అయ్యాయన్నారు. మరి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనా కాలంలోనే రూ.3.50 లక్షల కోట్లను అప్పులు చేసారన్నారు.ఇంకా మూడు సంవత్సరాలు పరిపాలన ఉండగానే దాదాపుగా ఇప్పటికే మూడు లక్షల కోట్ల యాభై వేల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు పట్టించారన్నారు. ప్రజల నెత్తిన అప్పుల భారం వేస్తున్నారని,రాబోవు తరాలకు కూడా ఇది ఎంతో భారంగా మారే పరిస్థితి ఉందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. అప్పులనుసంక్షేమ పథకాలు ఇస్తున్నారా అంటే అది లేదన్నారు.

### హామీలు గాలిలో..ప్రజలు కష్టాలలో

సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసాం ..పండగ చేసుకోండి అని చంద్రబాబు మాట్లాడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. వందలాది హామీలిచ్చి,ఏ ఒక్క హామీని నెరవేర్చక ప్రజలను మోసాగిస్తున్నారన్నారు.50 ఏళ్ళు దాటిన బీసీ ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు పెన్షన్లు ఇస్తామని చెప్పారని, ఇంతవరకు దాని ఉసే లేదని, రెండు సంవత్సరాలు నుంచి అర్హత పొందినటువంటి ఏ ఒక్క వ్యక్తికి ఒక కొత్త పెన్షన్ ఇవ్వలేదన్నారు. పెన్షన్లలో గత ప్రభుత్వంలో ఆరు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా అర్హత ఉన్న వాళ్ళందరికీ కూడా పెన్షన్ ఇచ్చే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితులు లేవన్నారు. ఒక పక్కన అవ్వ, తాతలను, వితంతు మహిళల్ని మోసం చేసారని ఆయన ధ్వజమెత్తారు. 18 సంవత్సరాల వయస్సు దాటినటువంటి ప్రతి మహిళకు రూ 1500 ఇస్తానని చెప్పి,అక్క చెల్లెమ్మలను మోసాగిస్తున్నారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో ఇచ్చినటువంటి చేయూత, ఆసరా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం లాంటి పథకాల ద్వారా మహిళలకు ఎంతో లబ్ధి చేకూరేదని,డ్వాక్రా సంఘాలకు క్రమం తప్పకుండా సున్నా వడ్డీ వచ్చేటటువంటి పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ సున్నా వడ్డీ లేదన్నారు.రెండేళ్లుగా మహిళలను ,ప్రజలను మోసగిస్తున్నారన్నారు.

### రైతు నుంచి యువత వరకూ అందరికీ నిరాశే మిగిల్చిన రెండేళ్ల పాలన

రైతులును అయితే నిర్లక్షణంగా మోసం చేస్తున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలేదన్నారు. రెండేళ్లు అవుతున్నా ఏ ఒక్క పంటకూ ఇంతవరకూ ఇన్ ఫుట్ సబ్సిడీ ఇవ్వలేదన్నారు. రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని, ఎరువుల కొరత ఉందని, గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను ఎత్తేస్తూ , రైతుల గురించి ఆలోచించే పరిస్థితి లేకపోవడం బాధాకరంగా ఉందన్నారు.గత ఏడాది లోనూ మామిడి రైతులు ఇబ్బంది పడ్డారని, ఈసారి జాగ్రత్తలు తీసుకున్నారా అంటే అదీ లేదన్నారు. మామిడికి గిట్టుబాటు ధరలు లేవన్నారు.టమోటా రైతు పరిస్థితులు అదే విధంగా ఉన్నాయన్నారు.యువతను మోసం చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు మరో పక్కనేమో మీరు పిల్లల్ని కనండి ఒకొక్కరు 5మందిని పుట్టించుకోండి.. ఇద్దరు తర్వాత పుట్టిన ప్రతి పిల్లవాడిని రూ 10 వేలు ఇస్తాం ,రూ 30 వేలు ఇస్తామని ప్రచారం చేసుకునే వ్యక్తి చెప్పే ,ఇప్పుడున్న యువతకే నిర్లక్షణంగా అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.నిరుద్యోగ భృతి రూపంలో ఉద్యోగం రాకపోతే ప్రతి వ్యక్తికి రూ 3,000 ఇస్తామని చెప్పి అటు ఉద్యోగాలు ఇవ్వక, నిరుద్యోగ భృతి ఇవ్వక యువతను అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం లో పాలన ప్రజలకు దగ్గరగా ఉండాలని ఉద్దేశ్యంతో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా 1.30 లక్షల శాశ్వత ఉద్యోగాలను ఏక కాలంలో ఇచ్చారన్నారు.ఆ ఉద్యోగ నియామకాలలో ఏ చిన్న ఆటంకం,ఆరోపణలు లేకుండా ఉద్యోగాల భర్తీ చేసారన్నారు. అయితే ఈ ప్రభుత్వంలో 15 వేల డి ఎస్ సి ఉద్యోగాల నియామకాలంలో అభాసుపాలు అయ్యారన్నారు. డబ్బులు దండుకుని పోస్టులు ఇచ్చారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయన్నారు.మీ వైఫల్యాలను జగన్ పైన తోసేయ్యడమే పనిగా పెట్టుకున్నారన్నారు.మీ ప్రభుత్వ భాగస్వామ్యం గా ఉన్న ఎన్ డి ఏ పాలనలో నీట్ పరీక్ష పేపర్ లీక్ అయి విద్యార్థుల భవిష్యత్తు తో ఆడుకుంటున్నారన్నారు.విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ రాక విద్యార్థులను వేధిస్తున్నారన్నారు. రూ 6 వేల కోట్ల రూపాయల బకాయిలు పెట్టి, ఇంజనీరింగ్, ఇతర డిగ్రీలు పూర్తయిన విద్యార్థులుకు కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. ఆరోగ్యశ్రీ కి రూ 5 వేలు కోట్లు బకాయులు పెట్టడంతో నెట్ వర్క్ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్యం సకాలంలో అందడం లేదన్నారు.గతంలో ఎవరికైనా జబ్బు సోకితే ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచితంగా వైద్యం పొందేవారని ఆయన గుర్తు చేశారు.ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ ను అరకొరగా ఇస్తూ,నాయకుల ఇళ్ల వద్ద నిలబెట్టి వారి ఆత్మాభిమానం తో అడుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. అన్ని రకాలుగా వైఫల్యం కొత్త పెన్షన్లు లేవు, మహిళల కు డబ్బులు ఇవ్వలేదు, రైతు భరోసా మొదటి ఏడాది ఎగుర కొట్టారు, అమ్మఒడి మెదటి ఏడాది ఎగురకొట్టారు,ఒక్క కొత్త పక్కా గృహాన్ని కూడా మంజూరు చేయలేదన్నారు. గత జగన్ ప్రభుత్వంలో 30 లక్షల మందికి పట్టాలు ఇచ్చి పక్కా గృహాలను మంజూరు చేశారని,రాయచోటి నియోజక వర్గంలో20 వేల పక్కా గృహాలు, 92 జగనన్న కాలనీలును నిర్మింపచేశామ న్నారు.ఆ సమయంలో కట్టిన ఇళ్లకు మీరు గృహప్రవేశాలు చేయడం చేస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో శ్రీసిటీలో పరిశ్రమలను, కొప్పర్తిలో పరిశ్రమలను విశాఖ పట్టణం తదితర ప్రాంతాలలో వివిధ పరిశ్రమలు వచ్చాయన్నారు.

### లా అండ్ ఆర్డర్ నుంచి సంక్షేమం వరకు అన్ని రంగాలలో వైఫల్యం

ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచి నిర్లక్షణంగా చేయడం జరుగుతోందన్నారు. వినుకొండలో రషీద్ అనే వ్యక్తిని ఘోరంగా చంపారన్నారు.మీరు చేసినటువంటి దౌర్జన్యాలు ఆక్రమాలును చూస్తే మీకు ఆల్రెడీగా వెన్నుపోటు అని బ్రాండ్ ఉందని, మీది హత్యల పార్టీ అని, ప్రజలను నిర్లక్షణంగా చంపే పార్టీ అని మిమ్మల్ని అనవచ్చునన్నారు. ఇన్ని అపవాదులు మీ పైన పెట్టుకొని, అవతల పార్టీని తగ్గుంచడానికి గొడ్డలి అని కుట్రలు పన్నుతున్నారన్నారు. ఈరోజు వివేకానంద రెడ్డి హత్యలో ముద్దాయిగా ఉన్న దస్తగిరికి ఈ ప్రభుత్వమే సిద్దార్థ లూద్రా లాయర్ ను ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వానికి అన్ని విషయాలలోనూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, నిందితుడు దస్తగిరి కి ఒక్కరే లాయర్ కావడం ఆశ్చర్యంగా ఉందని, ప్రజా ధనాన్ని నెలకు ఒక కోటిరూపాయలకు పైగా ఫిజులు ను లాయర్ కే అందిస్తున్నారన్నారు. ఇన్ని రకాలుగా వాళ్ళు ఒక పక్కన హత్యలు చేసి వాళ్లే క్రియేట్ చేసుకుని ఇతరులపై నిందలుమోపుతున్నారన్నారు .తప్పులను వాళ్లే ప్రోత్సహిస్తున్నారన్నారు. నీతి నిజాయితీగా ,ఎవరు తప్పు చేశారో వారిని శిక్షిద్దామనేది లేదన్నారు.ప్రజా స్వామ్యం అమలు కాలేదని, ఎవ్వరూ అడగకూడదు, ప్రశ్నించకూడదన్న ధోరణిని ప్రదర్శిస్తున్నారన్నారు.ఇన్ని రకాలుగా వైఫల్యాలు చెందుతూ, న్యాయస్థానాలపై గౌరవం పెట్టడం లేదని,ఎదురుదాడికి దిగుచున్నారన్నారు. సుగాలి ప్రీతి హత్య గురించే రాజకీయాలకు వచ్చానని చెప్పుకునే పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా వారికి న్యాయం చేయడం లేదన్నారు. చంద్రబాబు హయాంలోనే సుగాలి ప్రీతి హత్య జరిగినా చంద్రబాబు గురించి పవన్ కళ్యాణ్ ఏమీ మాట్లాడరన్నారు.గండికోటలో ఒక మైనర్ బాలికపై జరిగిన అఘాయిత్యం,పుంగనూరు,మదనపల్లి, కడప, బద్వేలు నందికొట్కూరు లలో సంఘటనలలో బాధితులుకు న్యాయం చేయడం లేదన్నారు.ప్రజలకు భరోసా కల్పించి, తప్పులు చేసిన వారిని శిక్షించకుండా, ప్రతిపక్షంవారిపై అక్రమ కేసులు పెడుతూ ఈ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ విధానంలో పేదలకు భూ హక్కులు కల్పించబడ్డాయన్నారు.చుక్కల భూములకు సడలింపులు , ఫ్రీ హోల్డ్ భూములకు చట్టబద్దత కల్పించడంతో రాయచోటి నియోజక వర్గంలో సుమారు 20 వేల నుంచి 30 వేల ఎకరాల భూములకు చట్టబద్ధత వచ్చి ఆ రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిందన్నారు.ఆ విధానాన్నే ఇప్పుడు ఈ ప్రభుత్వం అవలంబిస్తోందన్నారు. ఫ్రీ హోల్డ్ భూములను అర్హులైన ప్రజలకు అందకుండా , స్వార్థంతో అయినవారికి దోచుకుంటున్నారన్నారు. చట్టాన్ని మీకు అనుకూలంగా మార్చుకుని ఇప్పుడు అక్రమాలు, దౌర్జన్యాలుకు పాల్పడుతున్నారన్నారు.అధికార పార్టీ వారు చెప్పిన వాళ్ళకే పనులు చేయాలని అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూన్నారన్నారు.ఈ ప్రాంతంలో పట్టా భూముల రైతులను బెదిరించి ఇసుక,మట్టి అక్రమ రవాణాకు పాల్పడుచున్నారన్నారు.

### రాయచోటిని జిల్లా కేంద్రంగా యధాతదంగా కొనసాగించాలి..

2022లో అప్పటి గత జగన్ భుత్వం 26 జిల్లాల ఏర్పాటు చేసిందని, అందులో భాగంగా రాయచోటిని జిల్లా కేంద్రంగా చేసుకున్నామన్నారు.2023లో గౌరవ పెద్దలు అందరి సమక్షంలో ఒక నోట్ తయారు చేసి, ఏరకంగా జోన్స్ బైఫరకేషన్స్ చేయాలా అని చెప్పి ,దీనికి గెజిట్ తేవాలా అని చెప్పి2023లో మేము పంపించితే, దాన్ని 2025 లో కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి,గెజిట్ ఇచ్చిం దన్నారు.కూటమి ప్రభుత్వం 2025 డిసెంబర్ 31న కొత్త జిల్లాలు ఏర్పాటుకు 28 జిల్లాలు అని చెప్పింది మరి ఇంతవరకు ఆ గెజిట్ సంబంధించినది ఎందుకు మాటలేక పోతున్నారని ఆయన ప్రశించారు.26 జిల్లాల గెజిటే ఇప్పుడు అమలవుతోం దన్నారు. పరిజ్ఞానం లేని వ్యక్తులు ఒక ప్రాంతాన్ని అన్యాయం చేయాలని చూస్తున్నారే తప్పితే ,సరైన రీతిలో చేయాలన్న ఆలోచనలు చేయడం లేదన్నారు.ఈరోజు కేంద్ర ప్రభుత్వం గెజిట్ లో ఉన్న దాని ప్రకారమే ఉద్యోగస్తులును జోన్ల ప్రకారం బైపర్ కేషన్ జరుగు తోందన్నారు. ఈ గెజిట్ లోనే వచ్చిన అన్నమయ్య జిల్లాను యథాతథంగా రాయచోటిలోనే కొనసాగించాలని, జిల్లా కలెక్టర్, ఎస్ పి లను తిరిగి ఇక్కడనే పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ గెజిట్ ప్రకారమే కేంద్ర ప్రభుత్వం ఇంకా పరిగణనలోకి తీసుకుని వుండడంతోనూ, ఈ రాష్ట్ర ప్రభుత్వం 28 జిల్లాలను ఇంకా అధికారంగా గుర్తించ లేనందున ,అంతకుముందుకు ఉన్న జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటిని యథాతథంగా జిల్లా కేంద్రంగా కొనసాగించాల ని ఆయన డిమాండ్ చేశారు. మీరు తప్పిదం చేశారని, ఇప్పుడైనా సరైన విధానంలోకి రావాలని ఆయన డిమాండ్ చేసారు.

### అదనపు బస్ స్టాండ్ డి పి ఆర్ కే రెండేళ్ళు.. అభివృద్ధి ఎప్పుడు

రవాణా శాఖ మంత్రి రాయచోటికి బస్ స్టాండ్ వచ్చింది.. వచ్చింది అని రెండేళ్ల నుంచి చెప్పుచున్నారన్నారు. వీరికి అదనపు బస్టాండ్ ఏర్పాటు కు డి పి ఆర్ ల సిద్ధం కోసమే రెండు ఏళ్ళు పట్టిందని,ఇక ఎప్పుడు అదనపు బస్ స్టాండ్ ఎప్పుడు మంజూరు అవుతుందని ప్రశ్నించారు. తనకు ఏ పదవి లేకపోయినా అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ద్వారా జిల్లా కేంద్ర ఏర్పాటుతో అనేక కార్యాలయాలను ఏర్పాటు చేశామన్నారు.త్రాగునీటి పైపులు వేస్తున్నామని మీరు ఇప్పుడు మాట్లాడుతున్నారే .. బస్ స్టాండ్ డి పి ఆర్ ల కోసమే రెండేళ్లు పట్టిందే మీకు ఆ నీటి స్కీం మీరు చేయగలుగుతారు అని ఆయన ప్రశ్నించారు. మూడు సంవత్సరాలపాటు తాను ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో నిరంతరం కష్టపడి ఎక్కడ పైప్ లైన్ ఉండాలి, ఎక్కడ ఓవర్ హెడ్ ట్యాంక్ ఉండాలి ,ఏ ప్రాంతం నుంచి గ్రావిటీ ఎక్కడ వస్తుందన్న విషయాలపై డ్రాయింగ్స్ తీసుకుని కష్టపడి పని చేసిన విషయాలను ఆయన గుర్తుచేశారు. హంద్రీనీవా గాలేరు నగరి కి లింక్ చేయాలా, గాలేరు నుంచి గ్రావిటీ ని హంద్రీ నీవా లోకి రాయచోటికి వెలిగల్లు ద్వారా కలిపే పనులకు డి పి ఆర్ లు తయారు చేయించి, టెండర్లు కూడా పిలిపించి, పనులును కూడా ప్రారంభించామన్నారు.పట్టణంలో ఎస్ ఎన్ కాలనీలో పార్క్ ఏర్పాటుకు ఆహుడా నిధులును తాను తెచ్చిందేనన్నారు.ఎం ఐ జి లే ఔట్ కు రూ 9 కోట్ల నిధులతో రహదారి నిర్మించామన్నారు. శిల్పారామం పనులు కూడా ప్రారంభించామన్నారు.ప్రభుత్వ భూములను గుర్తించి, బోర్డ్ లను తాము పెట్టిస్తే ఆ స్థలాలపై మీరు కన్నేసి ఆ బోర్డులును మీరు పీకేసి కబ్జాలు చేస్తున్నారను ఆయన ఆరోపించారు. అభివృద్ధి అంటే బాధ్యత ఉండాలని, ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని, ప్రజాభిమానానికి కట్టుబడి ఉండేలాచేసేటువంటి పనులు కొనసాగించి ప్రజలు మనల్ని పొందాలన్నారు.మీరు మంచి కార్యక్రమాలు, పనులు చేస్తే దేనికైనా తాను సహకరిస్తానని చెప్పారు.

### పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరల పెరుగుదలతో ప్రజలు విలవిల

నిత్యం వాడుకునేటువంటి గ్యాస్ సిలిండర్ ధరలు పెరిగాయన్నారు.పెట్రోలు, డీజిల్ రేట్లు నెలలోనే రూ 10 పెరిగాయన్నారు.పొరుగు రాష్ట్రాల్లో మనకన్నా పెట్రోలు,డీజిల్ రేట్లు తక్కువ గా ఉన్నాయన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగులనూ ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం

ఉద్యోగులనూ ఈ ప్రభుత్వం ఇబ్బందులుకుగురిచేస్తోందన్నారు. ఐఆర్ ఇవ్వడం లేదన్నారు. రాయచోటిలో జరిగిన ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమంలో వారికి ఇవ్వాల్సిన భోజన సౌకర్యాలను కల్పించక పోవడం ఏంటని ఆయన ప్రశించారు.కూటమి నాయకులు ప్రభుత్వ ఉద్యోగులను గౌరవించడం లేదన్నారు. పోలీసు కానిస్టేబుల్స్ ను అగౌరవ పరిచేలా మాట్లాడడం సరైంది కాదన్నారు.ఎస్ ఐ, సి ఐ, డి ఎస్ పి లను సైతం అధికార పార్టీ నేతలు బెదిరిస్తున్నారంటే రాష్ట్రంలో ఏ విదంగా ఉన్నాయో ప్రజ
లకే తెలుస్తోందన్నారు.

### ప్రభుత్వ వైఫల్యాలపై ఈ నెల12 న రాయచోటిలో శాంతియుత ర్యాలీ

ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చనందు న ,అన్ని రంగాలలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందడం పట్ల వైఎస్ఆర్ సిపి అధిష్టానం పిలుపు మేరకు ఈ నెల 12 న రాయచోటి లో శాంతియుత నిరసన ర్యాలీ ని చేపడుతున్నామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. యువత, విద్యార్థులు, మహిళలు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు, పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొనాలని శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైఎస్ఆర్ సిపి పట్టణ కన్వీనర్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,